
894.827
శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయం
3249
సుల్తాన్ బజార్, హైదరాబాద్.

శృంగార రసాల వాలము

(వెణుతుర్ల వడ్డికవి ప్రణీతము)

ప్రకాశకులు

శ్రీ ధుండి గణపతి బుక్ డిపో

గ్రంథములు విక్రయించు స్థలము:

జి. యస్. శాస్త్రి అండ్ కంపెనీ,

తపాలుపెట్టె నెం. 110, మద్రాసు.

 [వెల 1-0-0.

శ్రీ రస్తు.

వేణుతుర్ల - వడ్డి కవివర్య రచిత మగు

—:(౦):—

శ్రీ శృంగారరసాలవాలము - ప్రథమాశ్వాసము

రంజిల్లు కటాక్ష వీక్షణసమా
శ్లేషంబు లన్యోన్య బా
హారంగ త్పరిరంభ సంభ్రమసదా
హ్లాదంబుఁ గల్పింప శృం
గారాలంబన భావమై ఖరిని సా
క్ష్యశ్రీలఁ జెన్నొందు సీ
తారామాధిపులం గృతీశ్వరులఁగాఁ
దర్కింతు స్వస్వాంతమున్. 1

...ము వీరభక్తిరస
సింధువిహారుఁడ శుక్లయాజుషా
...ఁడ దేశికాంఘ్రిపరి
చారుఁడ నే వేణుతుర్ల వంశవి
...ఁడ వడ్డినామకవి
సత్తముఁడన్ రఘువర్యుపేర శృం
...రసాలవాల మను
కావ్యము సేతు జగద్ధితంబుగన్. 2

తే.గీ. రసములం దెల్ల శృంగారరసము రసను
శ్రేష్ఠ మగు గానఁ దద్రసస్థితు లనేక
భేదరీతుల వర్తించు పెంపెఱింగి
యే రచించెదఁ గావ్యమం దెట్టు లనిన.

శా. జనకక్ష్మావర కన్యకాకుచతటీ
సంశ్లిష్ట కాశ్మీరచం
దనపంకాంక విశాలవక్ష సుజనా
నందానుసంధానశ్రీ
భవదీక్షావహ దివ్య వీక్ష బలభి
త్పద్మాసనాదీశము
ఖ్యనిలింపాశ్రితపక్ష భాస్కరకులా
ధ్యక్షా జగద్రక్షకా!

సీ. అవధరింపుము పూర్వసత్కవినికాయ
కావ్యలక్షణ లక్ష్యసంగతు లెఱింగి
కృష్ణదేవుఁడు సల్పినక్రీడ లాంధ్ర
భాష శృంగారరసము నేర్పరతు నిటుల.

కం. ధర శబ్దార్థాత్మక మై
పరగెడు కావ్యమున జీవభావస్ఫురణా
కర మొప్పు రసము తా రటు
వెరిగి నిరూపింపఁ గవుల కిష్టము వాసిన్.

ం. నవరత్నంబులఁ బాయని
నవరుచులన్ జాతిభావ•నస్థితు లొలయన్
భువి వెలయురీతి నలరున్
నవసరముల స్థాయిభావ•నలు విదితము లై. ౭

గీ. ధరణి శృంగార మన హాస్య•కరుణ లనఁగ
రౌద్రవీర భయానక•రసము లనఁగ
నద్భుతంబును భీభత్స•మనఁగ శాంత
మనఁగఁ దొమ్మిది జగములం•దావహిల్లు. ౮

గీ. స్థాయిభావము రతియు హా•సంబు శోక
మరయఁ గ్రోధ ముత్సాహభ•యములు విస్మ
యంబును జుగుప్సయును శమం•బనఁగ భిన్న
కలనఁ దామ రసంబు లై•వెలయు వరుస. ౯

గీ. తనను నదు లెన్ని గూడినఁ•దానె తోఁచు
వనధిమాట్కి సంచారిభా•వంబు లెన్ని
గలసినను మించనీక దా•వెలయు స్థాయి
రపరసంబున వాని నే•ర్పడ రచింతు. ౧౦

సీ. సతులును బతులును•సంభోగ విషయేచ్ఛ
లలముట రతి యగు•హాస్యవికృతు
లరసి యాత్మవికాస•మందుట హాసంబు
నిల విరహవ్యథ•మొనర్చు శోక

మపకారిమైడఁ దోఁచు•నలుక క్రోధం బుగ్ర
తరకార్యయత్న•ముత్సాహ మరుల
కఠినోద్ధతముఁ గాంచి•గడగుశంక భయంబు
వెరగైనకార్యంబు•లరసి మీఁద.

గీ. వివశభావంబు నొందుట•విస్మయంబు
నాజి బలవంతుచేతఁ జీ•కాకు నొంది
రోయుట జుగుప్స నెమ్మది•లోన నొప్పు
సెలగ నిశ్చలపరిణత•స్థితియ శమము.

—:రతి:—

ఉ. తియ్యనివాతెరం గళలు
దియ్యనఁ దిన్ననినవ్వు నెవ్వగం
దియ్యని విల్తుకేళిరుచిఁ
దెల్పెడు రాధికకన్న మున్నుగా
నెయ్యము గోపనందసుతు
నెమ్మదిలోఁ దమి తీవరింపగా
నయ్యెడ నిష్టసౌఖ్యముల
కంతరువున్న దె యెన్నిభంగులన్.

—:హాసము:—

ఉ. వారివిహారముల్ సలుపు
వారిజగంధులఁ జేరి చేలముల్

వారక గైకొనం దెలిసి
        వారకళంక మనోహరాంగశ్రీం
గారము లెల్ల దోఁప కరక
        కాండములన్ ముకుళించి మ్రొక్కఁదా
నారసి నవ్వె నవ్వనరు
        హాత్ముఁడు హాస్యవిలాసదక్షుఁడై. ౧౪

—: శోకము :—

క. వంచనచేఁ దొలంగి చన
        వల్లవవల్లభ లెల్లచోటులం
గాంచి కనుంగొనక వశము
        గాకల కంతునికాక కోర్వలే
కెంచుచు నీరు కన్గవల
        నించుక నించుక దైన్యవృత్తిఁ బ్రా
ర్థించిన వచ్చె శౌరి మరి
        డియ్యని నెయ్యము మీర నవ్వుచున్. ౧౫

—: క్రోధము :—

. సమదాటోప కళాకలాప విలస
        చ్చండాహికాండాహిత
భ్రమణాభ్యాసనివాస మైనఁ గనిశం
        భత్క్రోధసంరంభియై
యమునాతోయము నందుఁ జొచ్చి ధృతిఁ బా

యం దత్ఫణాగ్రంబుపైఁ
దమకం బొప్ప నటించె కృష్ణుఁడతులో
ద్యద్దివ్య రోచిష్ణుఁడై.

—:ఉ త్సా హ ము:—

శా. కలహోత్సాహ సమూహసంభృత మనో
గర్వప్రదాభీలని
శ్చలరోషారుణ వర్ణ ఘూర్ణితకటా
క్షాక్రాంత ప్రాంతారిదో
ర్బలుఁడై కృష్ణుఁడు మత్తదంతిని మృగే
ద్రం బట్టు చాణూరునిం
గలనం ద్రుంచఁగఁ బూనె మల్లసమరో
గ్రస్ఫార సంచారియై.

—:భ య ము:—

శా. ప్రళయాంభోధరగర్జన క్రమకళా
పారీణ సింహస్వనం
బెలమిన్ దిక్కులు పిక్కటిల్ల వినఁ జో
నెంతే భయభ్రాంతి నా
కులతన్ గుండెలు నీరుగా వివశుఁడై
కూర్చున్నయాకంసుఁ డా
నిలకుం ద్రోఁచె గతాసుఁ గా యదుకులా
ధీశుం డుదగ్రాశుఁడై.

—: విస్మయము :—

మలయజ పుష్పమాలికలు
మన్ననఁ గైకొని యెల్లవాటికిన్
తలఁపగ నద్భుతప్రతిభ
దార్కొన మోమున మందహాసముల్
గులుక త్రివక్రరూప యగు
కుబ్జ జగన్నుతలోచనాబ్జ యై
వెలయఁగఁ జేసెఁ ద్రొక్కి యును
వీరుఁ డుదారదయావిచారుఁ డై. ౧౯

—: జుగుప్స :—

తెలియక యాత్మదౌర్బలము
తేఁకి నడ్డము వచ్చురుక్మి న
చ్చలమునఁ బట్టి బాంధవవ
శ్యతి నొం డవఁ జెల్ల దంచు సి
గ్గొలయ శరంబుచేత శిర
మొప్పరఁగా గొరిగెన్ జనంబు లా
కలనికి సీ! యటంచు నగ
కంసవిదారి బలప్రచారి యై. ౨౦

—: శమము :—

బోటులనేకులొడ్డొకరి
పొల్పు సహింపక నైకరీతులన్

ఘూటల మందెమేళములు
మానము లూనము లెంచిచీకఁట్రేన్
మాటికి దూరియుంత నిఁక
మానసశాంతముఁ బూన శౌరియు
ప్పాటలగంధు లంద ఱొక
పాటిగఁ దేల్చెఁ గ్రమక్రమంబుగన్.

—: విభావాదులు :—

కం. కారణ మగుచు రసంబున
కారూఢి విభావ మలరు నదియుం ద్వివిధం
బై రాజిలు నాలంబన
మారయ నుద్దీపనంబు ననఁగ ధరిత్రిన్.

కం. వనితయుఁ బతి యగు నాలం
బనంబు నుద్దీపనంబుఁ బ్రాయంబును సో
ములు చేష్టలు మలయానిల
వనజాంబక చంద్రముఖు లవారణ నెన్నన్.

—: ఆలంబన విభావము :—

క౧. స్మరుఁ గన్న మేటి రూపున
హరియట్టి మహాత్ము చిత్త మర్మిలివగలన్
గరగించుఁబోటి చెలి; య
య్యారుపుర దాంపత్యలీల లితరుల కగునే!

—: ఉద్దీపన విభావములు. ప్రాయము :—

ఆ. వె. చెలువమై పొదిగె నునుకాంతి • జెంగలింప
ముగుదవలిచన్ను లుదయించి • మురువుసూప
చూపుతుమ్మెద లాయ్యాత • మేపు మిగిలి
శౌరి కనురాగసంపద • లూర నొలసె. ౨౬

—: సొమ్ములు. :—

కం. వనితామణి మణిమేఖల
యనువం దెస్ నందతనయుఁ • డయ్యంగనఘా
వనదుర్గ మాక్రమింపగ
ఘనకాంతుం దోరణంబుఁ • గట్టె ననంగన్. ౨౭

—: చేష్ట :—

కం. కలభాణి నాల్కఁజూపుల
నెళయించెఁ శౌరి మేన • నొత్తపు రహిల్లఁ
వలరాజువాఁడి బఱపిన
కలువల క్రొవ్వాడితూఁపు • గమియుం బోలెన్. ౨౮

—: మదనానిలాదులు :—

కం. వలరాజుశరములకు క
ల్వలరాజు కరమ్ములకును • వనితచలింపఁ
మలయానిలుండు పైఁబడి
మేలయుఁగా దొడగె శౌరి • మన్నింపఁ మిఁకన్. ౨౯

తే.గీ. తరుణీపతియు విభావంబు దానివలన
రసము నాలంబ మగుచు నిం పెసగ నట్టి
రసము బెంపువహింపఁ గారణము నగుచుఁ
దత్కటాక్షాదు లనుభావతను వహించె.

—: అనుభావము :—

కం. హరిమీఁద బోటిచూపులు
హరిచూపులు బోటిమీఁద ననురాగకళా
కరములు (ననుభావము కా)
కరములు నై నిశ్చలంబుఁ గైకొని యొలసెన్.

కం. అనుభావ భావనము లై
ఘనరసకార్యంబు లగుచుఁ గాంతావళులం
దనువుగ సాత్త్వికభావము
లెనిమిది యుదయించె వాని నిఁక వివరింతున్.

సీ. స్తంభంబు ప్రళయంబు దగ నశ్రువును స్వేద
మరయ విస్వర రోమహర్షణములు,
కంపంబు వైవర్ణ్యకం బన సాత్త్విక
భావముల్ దనరు స్తంభం బనంగ
నిశ్చలత్వంబగు నెఱి ప్రళయం బన
నవశత్వ మగు నశ్రు వన దృగంబు
వలస్వేద మగు మేన నగుచెమ్మ విస్వరం
బనఁగ గద్గదవాక్య మగును రోమ

ఆ.వె. హర్షణంబున తనువున • నలముపులక
లగును కంపంబు నన వణం•కగు వివర్ణ!
మనఁగఁ నెలఁతకు విరహభావ•న నెసంగు
పాండురత్వంబు వీని నే•ర్పరతు వరుస. 3౨

—: సంభమము :—

చం. కామిని నంటనంటనని
గన్గొన నిశ్చలితాంగవల్లియై
యేమియుఁ దోఁచనీనితమి
నెంతయు భ్రాంతి వహించి నిల్చెన
క్కాముఁడు సర్వలోక జయ
కాంక్షను మున్నగ లక్ష్యసిద్ధికై
ప్రేమ గురుల్ ఘటించ నొన!
రించిన చిత్రపుబొమ్మ కైవడిన్. 33

—: ప్రళయము :—

చం. తరుణి యచేతనా త్రినిఁ
దాల్చె మనంబనురాగ లీనతన్
హరిచరణాంబుజాతముల
నర్మిలి సేమర కాశ్రయింపఁగా
నరుగుటఁ జేసి యింద్రియము
లన్ని మెఱింగి మనోనువర్తులై
టరయు నిజప్రచారములు

నవ్యోఢ సాగమి కూరకుండినన్.

—: అ శ్రు వు :—

ఉ. అంగన కంగజానలము
లంగము లెల్లఁ వహింపఁ జేసినం
భ్రాంగి తదీయయోగజల
భూతము వేఁడిమిమీఱి పైకి నే
గంగను బోలె కన్నుగవఁ
గాటుకనీరు దొరంగఁ జొచ్చెఁ జే
తం గరుణించి కృష్ణ! వెస
రమ్మిఁక నమ్మిక లిమ్మొయిం దగన్.

—: స్వే ద ము :—

ఉ. లోకసమూహ మెల్లఁ దన
లోన భరించి చరించునట్టి లో
కైకవిభుస్ ముకుందు మది
నెంతయుఁ దా భరియించుభార్యము
ద్రేకముగా నెమర్చుపగి
దిక్ జలజాక్షికి స్వేదబిందువుల్
త్రేఁకువ మీఱఁగాఁ బొడమె
దిన్నని మేన ననూనసంగతిన్.

—: వి స్మ ర ణ ము :—

హారి పరభామినీగురుకు
        చాంచిత కుంకుమపంక సంకుల
స్థిర రుచిరోరువక్షమునన్
        జేరిననీసున దూరఁబోయినఁ
దరుణికి గద్గదత్వ మది
        దక్కఁగ నూల్కొనె పల్కులన్నిఁ జెం
తలభరితానురాగ ముచి
        తస్థితి కాందని తెల్పెనో యనన్. ౩౭

—: రోమహర్షణము :—

చెలియ ముకుందునెయ్యములు
        చిత్తమునం దలపోయునంతనే
పులకలు నెమ్మెయిం బొడమెఁ
        బూవిలుదంట మనోనువర్తియై
మొలగేడు మేఁటియాట విభు
        మిన్నక నన్నొనగూర్పు మంచుఁ బూ
జలు సలుపం గడంగు నను
        జాజుల మొగ్గ లనంగ సిగ్గునన్. ౩౮

—: కంపము :—

ఆశయ మెల్ల మోహమున
        కాస్పద మై విలసిల్లఁ బోఁటి తా
శిశునిమిష్టాది కూర్మి వచి

యింపుగఁ జూచున యంత నింతికిన్
పేశలగాత్రముల్ వణఁకెఁ
బెల్లుగ నమ్మెడ నంబుజాంబకా
వేశముచేత మానసము విస్మృతి
యుఁ వహాయించెనో యనన్.

—: వివర్ణము :—

ఉ. కుందనమున్ హసింపఁగల
కోమలికోమల దేహవల్లిపైఁ
గందళితంబు లయ్యె సిత
కాంతులు సంతత మమ్మకుంతు నిం
పొంద మనంబులోన నిడు
కొన్న మనోభవుఁ డందు నాతనిం
గ్రందుగ నేయు పుష్పశర
గాఢరుచుల్ పయిఁ దోఁచెనో యనన్.

గీ. అంబునిధిలోనఁ దోఁచుచుఁ నణఁగుచుండు
తరగలునుబోలె రసమునఁ దామె తోఁచు
చూరక యణఁగుచుండు సంచారిభావ
పటలి ముప్పదిమూఁడు నేర్పఱతుఁ గ్రమత.

నిర్వేదమును శ్రమ నెరయదైన్యంబును
జాడ్యంబు గ్లాని త్రాసమును శంక
యసూత్రి రోషము గర్వ మావేగమును ధృతి

స్మృతి చపలంబు నుగ్రత యనంగ
నవహిత్థయనఁ ద్రప యనఁగ వైక్లబ్యంబు
మదము నౌత్సుక్యంబు మఱియు ననఁగ
నిద్రయు మోహంబు నెరిబోధయును మతి
యును మదం బాలస్యమును వితర్క-
మన సుషుప్తి యసూయయు శ్వాస మనఁగ
మెరయు నున్మాద మన నపస్మృతి యనంగ
నలరు లక్షణలక్ష్యంబు లాచరింతు
వీని కేర్పడ శృంగార విభవ లీల. ౪౨

ఆత్మఁ బొడమిన దుఃఖరో షాతిశయత
వెస జనించిన యరతి నిర్వేద మగును
శ్రమము సురతయానాదిజ శ్రమజలంబు
దైన్య మరినైన కరుణ రాఁ దార్చు పలుకు. ౪౩

—: నిర్వేదము :—

హారము లేల? యీవనవి
హారము లేల రసాంచితోచితా
హారము లేల ఘోరమణి
యూరమణీయ విలాసభాసురా
కారుఁడు నందసూనుఁ డల
కామిని బోలె మనోనురాగ మిం
పారఁగఁ జూడకున్నఁ దను
వాస దొరంగినాకు నిర్యోడస. ౪౪

—: శ్ర మ ము :—

చం. తమి తరు వాచరింప వని
తామణి తా మణినూపురధ్వనుల్
గమనరయంబుఁ దెల్ప హరిఁ
గన్గొనఁ జేర మృగీమదంబు లే
జెమటఁ గరంగి తళ్కు నును
జెక్కుల జారె ముఖారవిందమం
దమల మరందబిందునివ
హంబు రయంబునఁ జిందుకై వడిన్.

—: దై న్య ము :—

ఉ. నిన్న సమానుఁగా నెఱుఁగ
నేరని తామసవృత్తిపౌరుషం
బెన్నఁటికైన సాగనియ
కింతి తెరంగున నుండఁ జేయఁగాఁ
బన్నిన పన్నిదంబుగల
బంటవు భావజ నీకసాధ్యమే!
కన్నియ నింకనైన దయఁ
గంజదళాక్షునిఁ గూర్చు వేడెదన్.

తే.గీ. ఇష్టసిద్ధి లభించినఁ నెన్నఁగు పరవ
శత్వము మనంబు నొందుటఁ జాడ్య మగును

గ్లాని యగు శక్తి నెమ్మనమున నలంత
త్రాస మగు భయంబున మదిఁ దత్తరింప. ౪౭

—: జాడ్యము :—

ఉ. తలఁచినఁ జెంగటన్ నిలుచు
తామరసాక్షునికౌఁగి కాత్మ ని
శ్చలత వహించి నెచ్చెలులు
జారినభూషణరాజిఁ జక్కఁగా
నలుపుట లాడిగాఁగలుగు
సర్వసపర్య లెఱుంగ దంగనా
తిలకము తన్ముఖాబ్జగత
దృక్కములిట్టు లిట్టు గామికిన్. ౪౮

—: గ్లాని :—

ఉ. తనమన మెల్ల నీచరణ
తామరసంబులపాలు సేసి మె
త్తనితను వెల్ల కంతునికి
దప్రదరంబులపాలు సేసి యో
యనఁ బనుపంద నేరనిల
తాంగిపయిన్ నెలవేఁడి వెన్నెలల్
గనలుచుఁ గాయఁగా దొడఁగెఁ
గైకొనవే యొకొ శౌరికూరిమిన్. ౪౯

—: త్రాసము :—

చం. మనిశగుణంబులన్ బొగడు
మానని తేటులకుం బిశోకికిం
గలక వహించుచో శుకని
కాయము క్రోధరసంబు ముట్టుసన్
మలయమనోజయాన మహీ
మంబు రయంబునఁ దెల్ప భీతిచేఁ
దెలియుడు మేను కృష్ణ సుద
తీమణి ఈవని నిన్నుఁ జూడమిన్.

గీ. తన కనిష్టంబు దీనిచేఁ తను జనింపఁ
గలదో యని యూహఁ గావించు • కలిమి శంక
యా ర్తియగు మోహతాపంబు • నాత్మఁ బొంగ
నెసగురోషంబు నపరాధి • యెడల నలుక.

—: శంక :—

చం. చెలియల పల్కు లేమి చెవిఁ
జేర్పదు చిల్కలపల్కులో యటం
చళికల గానవిస్వనమె
యంచు రుచించదు కిన్నరధ్వనుల్
మలయజగంధి నీయెడ స
మగ్రవియోగదశానశాత్మ మై

జలరుహనాభ నీదయచే
    సంగనొసంగుము కౌఁగిలియ్యెడన్. ౫౨

—: ఆర్తి :—

ఉ. సోముఁడు సూర్యుడై యుడుకు
    సోకుల సోకులతన్ రచింపఁగా
కాముఁడు భీమశత్రుఁడయి
    కాయముఁ గాయము లాచరింపఁగా
కామిని కోమలాంగలత
    గందఁగఁ గుందఁగ జొచ్చె నాత్మలోఁ
దామరసాక్ష! వేఁగ దయ
    దానిగ దాని ఘటింపు మీయెడన్. ౫౩

—: రోషము :—

చం. పతి నెడఁ బాయుచో మిగుల
    బాముల బెట్టెడ పిట్టిచెట్టడు
ర్వ్రితమున కీనోడల దెలిసి
    వర్తిలువాఁడవు గావు కావునన్
మతకరి వై మనోజసతి
    మాధవుఁ డక్కఱఁగూడ వచ్చెనన్
మతి ధృతిఁ బూని భ్రూభ్రుకుటి
    మాత్రనె గీవిలు నేల గూల్చదే! ౫౪

తే.గీ. అన్యులకు నింద సేసి తానాత్మాతిశయము
గలుపుకొనుటయు గర్వంబు, కాంతుఁ జేర
వేడ్కఁ జనుచో భ్రమంబు నావేగ మగును
మతిఁ గృతార్థతఁ బ్రాపింప ధృతియు నగును.

—: గర్వము :—

చం. అతులవిలాస సంపదల
నంగభవుం గనునట్టిమేటి నా
పతి దితిజారి యారసికు
భావ మనూనకటాక్ష వీక్షణాం
చితరుచిచేఁ గరంచఁగల
చెల్వము చెల్వగు చెల్వ నేను మా
కితరులు సాటి రాఁగలరె?
యెన్ని జగంబులనైన దంపతుల్.

—: ఆవేగము :—

ఉ. జారినకొప్పుతోఁ గురుకు
చంబుల జారినపైఁట కొంగుతోఁ
జేరగ వచ్చె నెచ్చెలియు
శీఘ్రము సఁగయిసేయ చేత నిం
పారఁగఁ బూనుమేఖలము

రారికిఁ జెల్వఁగ నాత్మమోహమున్
పారముగా లిఖించుమాణి
పత్రికయో యుసఁ గ్రేల వెల్లగన్. ౫౭

—: శ్రుతి :—

సీ. దానిపిసాళి చెంగుతములు
దాఁ బజి తా నిటు రానిదానికిన్
మానిని యిూత్మలోఁ గడఁక
మాని మనోజుని నేనతింపఁగా
మానసపక్షి నవ్విభుని
మానితసన్నవమోవిలాపముం
బూని నతింపగాఁ గలుగు
పోడిమి నాకిపు డబ్బియుండగన్. ౫౮

గీ. స్మృతియుగును బూర్వభుక్తవి(శుతిఁ దలంపఁ
బాపలంబు, రాగద్వేష • జనితచేష్ట
అలుక బోడమిన గనుపట్టు•నమితచండ
భావ ముగ్రత యునఁగ నిం•పాపమిల్లు.

—: స్మృతి :—

ఉ. అక్క! రమేశుఁ డొక్కడిన
మక్కువ నన్ బిగియార కౌఁగిటన్
నెక్కొనఁ గూడుసౌఖ్యములు

నేటికి నే మఱవంగఁ జాలన
మ్మక్క! నిరంతరం బతని
యక్కునఁ జక్కఁగఁ దక్కి యాత్మలో
సౌఖ్యులతాంగు వేపగిది
సువ్రతముల్ మును నాచరించిరో!

—: చాపలము :—

చం. సరసజనాభుఁ జూచి సతి
జగ్గుగ నిల్చి మరల్చి మోవి ముం
గురు లటుదువ్వి నవ్వి జిలు
కుం గులుకుం వగదొల్కఁ బల్కె నం
మ్మరుఁడను సూత్రధారి యాస
మానగతిన్ నటియింపఁ జేయఁగా
పరిపరి రీతిమై బెళుకు
బంగరు జంత్రపుబొమ్మ కైవడిన్.

—: ఉగ్రము :—

మ. మొకమోటంబులు లేక నీ వొక గ్రహం
బుం బోలె నోచంద్ర మా!
వికచాబ్జాతదళాక్షి నేచవలదా
వెన్నుండు రాకున్న మి
న్నక గైకొన్న రుషాతిరేకమున ని
న్నా వేళ నీ రూపమున్

శకలంబై చెను నిక్క మోపలు కలి
చ్చున్ నమ్మి పొమ్మింతటన్. ౬౨

అత్మ నవ్వాంగి పొదలు మోహాతిశయము
గోపనము సేయుట యవహిత్థ కూర్మి లజ్జ
కలిమి మునుగుట త్రపయగు కలహ మదికు
పాయహీనత వైక్లబ్య మై యొసంగు. ౬౩

—: అవహిత్థ :—

క. హెచ్చిన కూర్మి శౌరి చన
విచ్చినయంతనె సంతసంబునన్
వచ్చి లతాంగి చెంత నిలు
వం జెలువం బగు మేను పొంగఁగా
విచ్చిన కంచుకంబుముడి
వేగమె మాపె పయింటఁ జక్కఁగా
నచ్చుపడంగ సేయుగతి
నాకృతిఁ గన్పడకుండ దాఁచుచున్. ౬౪

—: త్రప :—

క. తనమదిలో నిరంతరము
తత్కృతసౌఖ్యము లెన్ను కూర్మిచే
వనరుహపత్రనేత్ర యుదు
వల్లభు పేరు పరాకుఖార జే

తోఁకని తలవాంచె నచ్చెలులె
ఱుంగుదురో యని సిగ్గున ఘన
స్తనయుగదుర్గసీమ ముఖ
చంద్రుని దాఁచగడంగు కైవడిన్.

—: వైక్లబ్యము :—

ఉ. అనిలుఁడు సుల్లవారి కమ
లారి నిశాచరుఁ డంగసంభవుం
డనిన శరీరమే వెఱుఁగఁ
డట్టె మదోద్ధతుఁ డేఁచసాగినన్
మనమున నోర్వరానితమి
మానిని యేమియు దోఁచకున్న దో
డనక మురాసురాంతకు ర
యంబున కౌఁగిటఁ గారవించెనే;

గీ. మదము మదిరాది కృతమనో • మదము నగును
చిత్తశుద్ధి వేఱొండుగాఁ • జెంగలింప
నాసజేయుట యాత్మసైక్యంబమై యొసంగు
మతి యనఁగ నర్థనిర్ణయ • స్థితియు నగును.

—: మదము :—

చం. అలికులవేణి దివ్యమహి
జాసవపానమదాతిరిక్తయై

కలికిపిసాళి వాలుతెలి
    గన్నరమోడ్చిన సొంపుఁగాడ్పులం
గలరవ మొప్పఁగా మొరయు
    కస్తురివీణె నిజాంకపీఠిపై
నలవడియుండ కేల బయు
    లవ్వల మీటు మురారిఁ జెంగటన్. ౬౮

—:ఔత్సుక్యము:—

౦. హరిఁ బిలువంగ బోవు చెలి
    యప్పలి నేగనో లేదొ యంతలో
హరినిభ మధ్య యింత తడ
    వాతని దేమొకో రాఁ డటంచు బి
త్తరపు మెఱుంగుజూపులు సు
    దారతను నోరయ మొల్ల దెల్పన
త్తెఱువుఁ గనుంగొనం దొడఁగెఁ
    దిత్యనికూరితి తారసిల్లగన్. ౬౯

—:మతి:—

. భామిని నిన్నుఁ బాయ నని
    బాస లొసంగినమాట లాత్మలో
నేమరఁ డెమొ నా సుభగుఁ
    డెక్కడఁ జూచిన మోహనాకృతిన్

మోహమున ప్రేమచున్నగతి
ముఖ్యముగాఁ గనుదోయి కెప్పుడున్
గామిని ప్రేమ తానే పొడ
గట్టఁదొడంగె దయాంతరంగుఁడై.

గీ. పరవశస్థితచిత్తంబు బాలుపడఁగ
కన్న మాయుట నిద్రయాకలన మేను
మూర్ఛ ప్రాపించు విభ్రాంతి మోహమగును
పొసఁగు మేలిమిఁ దెలియుట బోధమగును.

—:నిద్ర:—

చం. కనుగవమూయునంతటనె
కాముని గాంచిన మేటి కాఁగిటం
బెనిచి యనేకసౌఖ్యములఁ
ప్రేమ జెలంగఁగ గారవించు స
ల్లోనత వధూలలామ సర
సోచిత హార్ష పయోధి దేలుచు
పనిబడెఁ గాని మేల్కనుట
భావ మెలుంగఁ గలయుండె హాస్యనన్.

—:మోహము:—

చం. చలమున దప్పకుండ సమ
సాయకముల్ గరులాడ నేయుచో

నలరులసెయ్యిఁ బ్రాతె కవుల
లాయతలోచన స్ నొకింతయుఁ
దెలియక నందనందనుని
దెచ్చుటకు స్మదనోత్సవంబునన్
దలకొని కంటకప్రకర
తల్పమున న్వడి బ్రాలుకై వడిన్. ౨౩

—: భో ధ ము :—

తనమది విఱ్ఱవీఁగి తెగి
తామరసాక్షిని బిల్వ నొయ్యసం
జని యరుదెంచుభోగిముఖ
చంద్రవికాస మొకింత గాంచు నం
తనె ననబోడినేత్రకులము
దద్వయమున్ వికసించె నాత్మలో
ఘన మగు మోహవిభ్రమము
గ్రక్కున తెల్వికి మార్గ మీయఁగన్. ౨౪

ప్రాణసంరక్షణంబునఁ • బాయు తెలుఁగు
మృతి యవం దగు నిక్షేపముల్ • మెలఁగఁగలుగు
నష్టదంబె ముదంబునై • సంఘటిల్లు
పనులయెడ మాంద్యమాలస్య • మనఁగఁబడుగు, ౨౫

—: మృ తి :—

ఉ. నాపతిమోహపుం దెలిసి
నంతతనూజుఁడు వచ్చి యాత్మలోఁ
ప్రేమ దలిర్ప కౌఁగిటను
పేర్మి వహింపనిదాని కెంతయున్
తాపతసాక్షి నే నగవఁ
దక్ష్యముగా మణిభూషణాంబర
స్తోమము తెల్ల నేవెల్లఁడి
సౌమ్యగుణోదయుని చింతనొందెడన్,

—: ముద ము: —

చం. కలువలు నీటు నేత్రపముఁ
గైకొనెనో వివిధలస్వభావముల్
నెలకొని మానుకప్రకట
నేత్రములై యని శోల్లసత్ప్రభా
సలలితలీల శాంతిముఖ
చంద్రరకళాకలనం బొకప్పుడున్
తలఁగక చూచు వైభవము
దాల్కొని పేర్మి వహించి మించగన్.

—: ఆ ల స్య ము: —

చం. చెలులు భుజింప రమ్మనినఁ
జెల్వగుసొమ్ములు మై ధరింపఁగా

బిలిచినఁ దాఁ బలాకుగను
పించగ నస్థిమిాంతితాక్షి యై
యళికులవేణి జూచె హరి
పర్ణాలి గూర్ప తతీశుఁ డాత్మలో
నెలకొని ధ్యానముల్ సలుప
నిశ్చలత న్వహించెనో యనన్. ౭౮

తలపు సందేహ మెనయు వితర్క మలరు
నధికనిద్రయె సుప్తియై యతిశయిల్లు
నన్యవృత్తి సహింపక యాత్మలోనఁ
బరగు నిష్ఠ యనూయమై పతిఁ దవిల్లు. ౭౯

—: వితర్క :—

. చెలులకుఁ జెప్పఁ గాఁ దగదు
జెప్పిన వారనుకూలచిత్తలై
పిలుతురొ పిల్వరో హరిని
పిల్చినమాత్ర దయాభిధేయుఁడై
జలరుహనాభుఁ డిచ్చటికి
చయ్యన వచ్చునో రాఁడొ యంచుఁ దాఁ
దలఁపఁ దొడంగె మోహపరి
తాపభరంబున బోటి మాటికిన్. ౮౦

—: సుప్తి :—

చం. సతిసరిగా మనోభవుని
సంగరచాతురి రాత్రి రెల్లని
బ్బరమున శౌరితోడ బహు
బంధ విశేషముల న్బెనంగి స్తుం
దరి పవ ళ్లెల్ల నిద్రదలమిఁ
డాక్కొనియె న్సఖీలీల దత్సుధా
కరునఁడి రాత్రిబో పగలు
కల్వనెలంతుక గూర్చుకై వడిన్.

— అసూయ: —

చం. అళులకుఁ గొన్నఁ బెట్టుగతి
సర్మిలి తాపి జెలంగు పూసరం
బులు నెరిగొప్పునం దురుము
బోటి ననం బనియేమి దానిచి
న్నెల కనురాగిణై ననుగ
ణించక నవ్విరిదండ లిచ్చు న
జ్జలరుహనాభు నిచ్చటికి
సమ్మతి రానియ కమ్మనెచ్చెలీ!

క. ధ్యాన మగు కోర్కె జెందమిఁ గైసచింత
మానసంబున నతివిభ్రమం బెసంగి
మాటి కొకరీతి దలఁచు టున్మాద మగును
ధాతుచలన మపస్మృతియై దనర్చు.

—: ధాన్యము :—

చ. అలమిన నెవ్వగన్ వికసి
తాంబుజలోచన చేయి చెక్కిట
న్నిలిపి వియోగభారమున
నెమ్మది సైఁపక చింతిలం గరాం
గుళములు తేఁటిగుంపుఁ బెనఁ
గొన్న నవల్ బలె సాంజనాశ్రుస
మ్మిళితములై కన న్బడియె
మిన్నక రమ్మిఁక దానవాంతకా! ౮౪

—: ఉన్మాదము :—

చ. చని తడ వయ్యె నేమిటికొ
సారసనాభుఁడు తాఁడు పిల్వఁగాఁ
జను చను మోహకంబ! రతుం
సంగతిపై చన వద్దు వద్దహో
చని రొంత వేవి తద్వచన
చాతురిచేత ముఖానురాగ మిం
పెనయఁగ సాక్షి క్రమ్మఱగ
నీవును వత్తువో రావో కావునన్. ౮౫

—: అపస్మృతి :—

మ. తనుమడిఁ దానెఱుంగని వి

తాఁకున తాఁగనుదోయి నెవ్వరిం
గనదు ప్రియోక్తులు వ్వినదు
గైకొన దంచితభూష లంబుజా
ననవిధ మెన్నిచూడ మద
నగ్రహపీడిత యయ్యె శౌరితో
మన మెఱిఁగింపఁబోలు నతి
మాన్పు తెఱంగతఁడే యెఱింగెడిన్.

గీ. యీవిభావాది భావంబు • లెల్ల రసము
లందు ననువంచు వానిల•క్ష్యము లొనర్ప
విస్తరం బనుభీతి చే•విడిచి యాద్య
మైనశృంగారరసలీల • లాచరింతు.

సీ. ఆలంబనవిభావ • నారఁగాఁధి శృంగార
మునకు స్త్రీపురుషులు • ముఖ్యకార
ణము లొట మున్నగా • నాయకాఖ్యానంబు
సేయక శృంగార•చేష్టలు పదు
నేనిమిది గలది నా•యిక గావున రహస్య
సౌఖ్యకాలముననే • సార్వభౌముఁ
డైన పదానతుం•డై వేఁడికొనసేయు
చెల్వంబు శోభిల్ల•శ్లేష యగుచు
కోపమునఁ బాయు•వేడినఁ గూర్మి డాయు

మోహానోపాయ మగుఁ గాన • మొకట నిచట
నాయికాళితు లెల్ల వ•ర్ణనము నేర్చ
నిష్టి మగుఁగాన తచ్చేష్ట•లె ట్టివనిన. ౭౨

భావహావములు హే•లావిలాసంబులు
మాధుర్య ధైర్యముల్ • గురియు విభ్ర
మములీల కిలికించి•తమును మోట్టాయిత
మును లలితంబు బి•బ్బోక మనఁగ
విచ్ఛిత్తి యనఁగను • విహృతి యనంగఁ జ
కితము హసితకుట్ట•మిత కుతూహ
లము లనఁ బదు నెన్మి • దమరు చేష్టలు రసా
భిజ్ఞానయోగ్యతఁ • బెరయ భావ
మదియును నిషద్వికార మై • హావమయ్యె
మిగుల వ్యక్తత దోపింప•నగును హేల
విభుని గనఁ మాత్ర నెనగిన • తనువికార
మగు విలాసంబు పద్మాక్షు•లందు ధరణి. ౭౩

—: భావము :—

హారిపేరుపేరు కొనినన్
సరసిజముఖి సిరము వాంచు • సఖు లాక్కనెపం
బిరవండఁగా గృహాంతర
మునయంగ బిలువ నరుగ•దలవిరిన లజ్జన్. ౭౪

—: హావము :—

కం. హరిచర్యలు తా నడుపగ
నారులు ప్రసంగోచితంబు • లొనరఁ బ్రశంసల్
నెరప న్విని చెలి సిగ్గున
శిరము న్వంచుం బతాకుఁ • జేకొని మదిలోన్.

—: హేల :—

కం. సరసము లాడుచుఁ జెలులలో
సరసీరుహవదనా! నీవు • చక్కనికృష్ణుఁ
వరియించె దనఁగఁ బులకలు
నెఱయంగాఁ బలుకదయ్యె • వెలకొను లజ్జన్.

—: విలాసము :—

కం. దీపులు నై వీనులకుం
దూపులు నై మన్మథునకుఁ • దొంగలివగకుఁ
గోపులు నగు జాలావళి
చూపులు శ్రీకృష్ణుమీన • సొలయఁగ నేసెన్.

గీ. భూషణంబులు లేక వి•స్ఫురితకాంతి
నెసఁగ మాధుర్య మగు కులం • బెలమి శీల
మునఁ విలంఘింప ధైర్యంబు • మొనయు విభ్ర
మంబు తొడవులు దొడఁబడ • మయుని దొడుగ•

—: మాధుర్యము :—

జలకంబు లాడి సొమ్ములు
కలయ న్నేమైనబూనఁ కదె హరిచింతన్
వెలసెఁ దమి బాలికామణి
పులుకడిగిన బంగరంపు బొమ్మో యనఁగన్. ౬౫

—: ధైర్యము :—

పొలతి యొకతె విభ్రమమున
మలయజ సౌగంధ్యమై జమణిహారము మే
ఖల మేఖల హారముగా
నలరింపగు బూనె సంభ్రమాంచి తమతి మై. ౬౬

—: మోట్టాయితము :—

అధిపుసఁగు నాసకృతి లీలఁ యున్మకు పాత
ములుకయును మోద మొకసారి యులవరించు
కలిమి కిలికించితం బిష్టకథల నింగి
తం జెరిగింప మోట్టాయితంబు నగుచు. ౬౭

—: లీల :—

హరి యుద్రిఁ దాధరించిన
హరిణేక్షణయుం గుచాద్రులలతి ధరించెన్
వరుఁడు ధరించిన మే లాద
గురిగా ధరియింప కున్నె గుణవతి యగుటన్. ౬౮

—: కిలికించితము :—

కం. హరి తప్పఁ గలిగి దుడుకున
సరసిజముఖి మోవి నొక్క • సంభ్రమ లీలన్
గరము విదల్చుచు నశ్రువు
లురుల నీక న్నుట్ట కనుచు • నొగి మోడ్చె బోఁట

—: మో ట్టా యి త ము :—

కం. జలజాక్షుని గీతంబులఁ
బలికింపఁగ వీణెలోన • భామామణియుూ
త్పుల గతులం దీప మతిదిం
దలఁ యూఁచె నటంచు దెలిపి • తత్సఖి నగియెన్.

ఆ. లలితమగు నంగవిన్యాస • కలనసౌమ్య
లల్పమయ్యును శృంగార • లలిత మగును
నడియఁ విచ్ఛిత్తి విభూకభయం దనాద
రంబు బిబ్బోక మగును క • రంబు మిగుల.

—: ల లి త ము :—

కం. హరితోడఁ బూలు గోయుచు
చరియించు నెలంత చారు • సరసులు సఖులున్
నెరి బాపి చక్క సేయఁగ
విరతిన్ హస్త మునన్ • వెలఁదుక నిలిచెన్.

—: వి చ్ఛి త్తి :—

కం. మితభూషణములు మైనిడి

సతి కృష్ణునిఁ జెంతఁ బిలిచె • సరసతమాల
క్షితిజంబు పొంతఁ బుష్ప
సతి నించుక బూనుప్రాపు • దీవెయునోలెన్. ౧౦౩

—: బిబ్బోకము :—

మరుఁ గన్న చెలువుఁ డాహరి
సరసుం డని చెలులు వొగడ • సఖి తనవీనుల్
విరివి రమొనరించు కై వడి
నెరనీటుల వ్రేళ్లుజొనిపె • నిండారంగన్. ౧౦౪

పలుకు నొప్పగువేళ దా • నలుకఁ బూని
పలుక కుండుగ విహృతమై • పరిఢవిల్లు
నలుకఁబూనుట చకితంబు హాస్య మొనరఁ
నాత్మ నలరుట హసితంబు • నై తనర్చు. ౧౦౫

—: విహృతము :—

చెలి యలుకఁ బలుక కుండియు
చెలువుం డగు శౌరిచులకఁ • జేసినదోషం
బలవడఁగ నేమి పలుకక
తెలిగెడు మణికుండలములు • వీనులడోడగున్. ౧౦౬

—: చకితము :—

చెలి వినక కేఁగు నిలుచుం
బలుమరుఁ బ్రార్థించుఁ దొట్రుపడఁ నానయుఁడుర్గ

జలజాక్షి భాగ్యసంగతి
జలజాక్షుని సెయ్యఁజేర • సఖి దోఁతెరన్.

—: హసితము :—

కం. పలుకులు నేర్పఁగ గీరము
పలుతెరఁ బండనుచు నొడిసి • పట్టఁగ నెగయన్
వలకేల దోల సఖులుం
జలజంబని మొఱఁయు నవ్వ • సఖి నివ్వెఱగై.

గీ. సురతసుఖవేళ నెమ్మది • సొలపు మీర
తనువు మఱచుట కుట్టమి • తంబు నగును
ప్రాణనాథునిఁ గాంచి సం • భ్రమ మెసంగ
నంబురుహనేత్రకు కుతూహ • లంబు నగును.

—: కుట్టమితము :—

కం. హరి మోవి నొక్కునప్పుడు
పరవశత న్మఱచి చిక్కు • వడిన సరంబుల్
నెఱిఁబాపుచు నద్దములో
గుఱిఁగని చెలి లజ్జఁ జిలుక • కు న్ముద్దిడియెన్.

—: కుతూహలము :—

కం. హరిఁ జూచి చేతికమలము
హరిణేక్షణ ద్రిప్పఁదొడఁగె • నంగజుఁడిటులన్

విశిశతములచే నాయుడి
తెలియింపఁగ సాగె ననుచు దెలిపెదు లీలన్. ౧౧౧

అట్టి చేష్టలు సూచిత మగుచు సతుల
యందు సతుడాయువృత్తి విం పొందబోడము
నట్టి శృంగారరసము రెండై దనర్చు
మహిని సంభోగవిప్రలంభంబు లనఁగ. ౧౧౨

—: సంభోగ శృంగారము :—

ముప్పిరి మీరఁగా మొగిలు
మొత్తము తద్దగన స్థలంబునన్
గప్పి చెలింపఁ గోకములు
కంపము నొంద కపోతనిస్వనం
బొప్ప సరోవరంబుపయి
నబ్బి తరంగము లుల్లసిల్లఁ బో
నిప్పు డతండు నవ్వో వన
జేక్షణుఁడున్ జెలి సిగ్గు నొందగన్. ౧౧౩

—: విప్రలంభ శృంగారము :—

ఉ. మలయ సమీరు రాక మతి
మర్మ మొలింగిన మారుధాకయున్
జలరుహ వైరి కాంక్షయును
సైపఁగఁ జాలక మేన బ్రాణముల్

విశితములచే నాయుడి
తేలింపఁగ సాగె ననుచు • దెలిపెదు లీలన్. ౧౧౧

అట్టి చేష్టలి సూచిత • మగుచు సతుల
యందు సఖుడాయువృత్తి నిం•పొంద బొడము
నట్టి శృంగారరసము రెం•డై దనర్చు
మహిని సంభోగవిప్రలం•భంబు లనఁగ. ౧౧౨

—:సంభోగ శృంగారము:—

ముప్పిరి మీరఁగా మొగిలు
మొత్తము తద్గగన స్థలంబునన్
గప్పి చెరింపఁ గోకములు
కంపము నొంద కపోతనిస్వనం
బొప్ప సరోవరంబుపయి
నుబ్బి తరంగము లుల్లసిల్లఁ భో
నిప్పు డత్యురుచి నవ్వొ వన
జేశుణుడున్ జెలి సిగ్గు నొందగన్. ౧౧౩

—:విప్రలంభ శృంగారము:—

ఉ. మలయ సమీరు రాక మతి
దుర్క్మ మెఱకించిన మారుధాకయున్
జలరుహవైరి కాఁకయును
సైపఁగఁజాలక మేన బ్రాణముల్

దలఁగక మున్న నే యెఱిఁగి
తామరసాక్షుని పాదపద్మముల్
గలుగవు నీకుఁ బోలె చిలు
కా పలుకా వల నేమి బల్కుదున్.

గీ. అంకురిత పల్లవిత పుష్పి తాది భేద
మరల వర్ణింప ద్వాదశా వస్థ లలరు
విప్రలంభంబు నందు వే ర్వేల కాని
విధము లెల్ల రసస్ఫూర్తి విస్తరింతు.

సీ. మఱియు చక్షుఃప్రీతి మానససంగంబు
సంకల్పము ప్రలాప జాగరములు
కార్శ్యంబు నరతియు గతి లజ్జ జ్వరము ను
న్మాదంబు మూర్ఛయు మరణ మనఁగ
ద్వాదశావస్థ లాదరణచే గనుట చ
క్షుఃప్రీతి చిత్త మీశుని భజింప
చిత్తసంగము కోర్కెఁ జెంద సంకల్పంబు
పతిగుణామతి ప్రలాపము వినిద్ర
తగును జాగరమంగ కార్శ్యంబు తాఁ గార్శ్య
మరతి నెల్లెడ విప్రియ మాత్రపత్వ
మగు విలజ్జత జ్వరము తాపాతిశయము
నాత్మ నైకల్య మున్మాద మగు మనోల
యంబు మూర్ఛ మృతిప్రయత్నంబు మృతియు.

—: చతుఃప్రీతి :—

కం. తనువునఁ బులకలు మొలవఁగ
వనితామణి చూపు లప్పుడు • వనమాలిముఖం
బునఁ గప్పె కలువమొత్తము
వనజారి భజింప నెపయు • వైఖరి మెఱయన్. ౧౧౭

—: మనస్సంగము :—

కం. మానవతి మానసంబున
మానక నినుఁగాంచు ధైర్య • మహిమమువలనన్
మేన న్మాలిన్యము లానన్
దానవసంహరణ యింకఁ • దయసేయఁగదే! ౧౧౮

—: సంకల్పము :—

కం. ఘనమణి భూషాదులపై
మన మిడ కితరప్రపంచ • మార్గము లెల్లన్
ననజోఁడి మాని, హరి ని
న్ననయము నెనయంగఁ గోరు • నను రాగమునన్. ౧౧౯

—: ప్రలాపము :—

కం. సరసాలాపంబులచేఁ
గరుణామృత దృష్టిపాత • కలనముచేతన్
హరిమును మదీయ చిత్తముఁ
గరగించె గుణాఢ్యుఁ డనుచుఁ • గామిని బొగడెన్. ౧౨౦

—: జా గ ర ము :—

కం. విరివింటిజోదు లోపలి
నరవిందవిరోధి బయలు • నరమురి నేఁచన్
హారి నిన్నుఁ దలఁచి రాతిరి
హరిణేక్షణ నిదురలేక • వలమట నొందెన్. ౧

—: కా ర్శ్య ము :—

కం. చెలితనువు పసిడిలత యని
పలుకుట నిజ మెట్టులన్న • భావవియోగా
నలతప్తదశను గ్రుస్సియు
కలయు న్నవసుచిర మహిమఁ • గాంచె ముకుందా! ౧

—: అ ర తి :—

కం. మొకమాట గలుగు చందురుఁ
డకటా పై వచ్చె కాల • మట్టివిశాచాం
తక వృద్ధిఁగూర్చె దని సతి
వికలస్థితి నేస లన్ని • విడిచె మురారీ! ౧

—: ల జ్జా త్యా గ ము :—

కం. ఈరాత్రి రైసఁకాఁగిలి
యీరా నేతాళ నిండి • కేశ్వర యనుచున్
వారిజముఖి చెలి వినఁగా
వారక ప్రార్థించె వలపు • వడి బ్రేరేపన్. ౧

—: జ్వరము :—

కం. విరిఁ బోలిన మే నెక్కడ
విరహానల మేఢ సైప • నెలఁదుక తరమా
భరమాయె నేఁడి మాధవ
కరుణారసదృష్టి దానిఁ • గడ తేర్పఁగదే! ౧౩౫

గీ. ద్వివిధగతుల నున్మాదంబు • తేజరిల్లుఁ
గాయమున నాచరించిన • కాయికంబు
వాక్యమున నాచరించిన • వాచికంబు
ననగఁ దద్రీతు తేర్పడ • ననువదింతు. ౧౩౬

—: కాయికోన్మాదము :—

కం. చెలి నీదు చిత్రఫలకము
వలిగుబ్బలమీఁదఁ జేర్చి • వాంఛను నినుఁగాఁ
దలపోసి నీవు గామికి
తలఁకెడు దయ [illegible]ఁ జూడు • దనుజవిదారీ! ౧౩౭

—: వాచికోన్మాదము :—

కం. మేరాయను నాపై చల
మేరా యను కృష్ణ! పల్కు • వేమర నాతో
పోరా యను దయఁ జూడవు
పోరా యను తలఁకుఁడానె • పొలఁతుక భ్రాంతిన్. ౧౩౮

—: మూర్ఛ :

కం. చిత్తం బింద్రియములతో
నిత్తరి నినుఁజేర నితర మెఱుఁగక యకటా;
యుత్తర మియ్యదు చెలులకు
చిత్తరువుం బొమ్మబోలె • చెలియ ముకుందా!

—: మ ర ణ ము :—

కం. నినుఁ బనుప నేల హరి తాఁ
డని కొంచఁగ నేల వంత • లన్నియుఁ బౌర్ణ
వనితా! వెన్నెలచిచ్చున
తను వడఁగం జొచ్చెదాన • తథ్యము గాఁగన్.

గీ. ఆదరముచేతఁ జూచుట • నగు ద్రిభేద
సరణి నది స్వప్నచిత్రసా • క్షాద్విలోక
నాభిధానంబు లను మది • నార్థపణితిఁ
చెలియఁ దద్రీతు లిమ్మోడఁ • దేటపఱతు.

—: స్వ ప్న ద ర్శ న ము :—

కం. కలవానిఁ గన్నమాత్రనె
కలవాణి మదీయమాన • గౌరవ మెచటన్
దలఁగెనో కృష్ణ! రమ్మని
పిలిచితి నే శయ్యఁజేర • ప్రియ మలరారన్. ౧౩

—: చి త్ర ద ర్శ న ము :—

కం. చెలి నీదుచిత్రఫలకముఁ

పిలకించుచును నీవు యని సంతింపుచుఁ బ్రేమా
కులతం గానిటుఁ జేర్పఁగ,
తలపోన విభ్రాంతిమీఱం దనుజవిదారీ! ౧౩౩

—: సా క్షా ద్ద ర్శ న ము :—

కం. నీలోత్పలమాలిక లా
నీలాలక శౌరి తనను • నించినమాట్కిన్
వాలారుల మెఱుఁగుఁ జూపుల
వాలాయతములు గాఁగఁ జూచె • తలపురహిల్లన్ ౧౩౪

మ. గమితాక్లేశ విమాన మానవవరాల
గస్ఫార దూత్వారభా
హుహుహా శౌర్యనిధాన దానవసమూహా
పిహాబ్రధగ కంఠాక్రమ
క్రమకాండ ప్రతిభాన మానధన గో
త్రానాథ సంవర్ధనో
ద్యమకారుణ్య నదీనదీపజనసం
తాపాప నోత్పుత్సుకా! ౧౩౫

కం. గిరిచర సేనాపరివృత
గిరిచర హస్తాబ్జజాత • గిరిజేశముఖా
మరమకుటాలంకృతసుమ
పరిపూరిత దివ్యచరణ • భక్తోద్ధరణా! ౧౩౬

—: మా లి ని వృ త్త ము :—

దురితే విషయదూరా • దుర్భరానందపూరా!
నిరుపమగుణహారా • నిర్మలోద్యత్ప్రచారా!
సురవరనుతిపారా • సూరిచే తోవిహారా!
పరికృత మునిదారా • భానువంశావతారా.

గద్య. ఇది శ్రీమద్రామభద్ర కరుణాకటాక్ష లబ్ధ కవితా
చమత్కార వేణుతుర్ల కులాలంకార కౌండిన్యసగోత్ర
పవిత్ర వేంగనార్యపౌత్ర సాధుచాత్ర మంగ
ళగిరిపుత్ర వినయగుణధుర్య వడ్డికవివర్య
ప్రణీతం బైన శృంగారరసాల
వాలం బను సరసలక్షణ
ప్రబంధంబునందు
ప్రథమాశ్వాసము.

శ్రీ ర స్తు.

శృంగారరసాలవాలము - ద్వితీయాశ్వాసము.

—:◡:◡:—

సీతాకుచగంధ
శ్రీ సంగత విపులవక్షా • శ్రిత కరుణాక్షా!
శాసిత ఖచరవిపక్షా
భూసురరక్షైక దీక్ష • భువనాధ్యక్షా! ౧

. అవధరింపుడు రసవేదు • లా ననంగ
లక్షణంబులు లక్ష్యముల్ • లలితఫణితి
గూర్చి నాయికస్థితుసలాను • గుణ్యమెనఁగ
వివరణ మొనర్తు శృంగార • విభవలీల. ౨

ం. అనుపమ మగుశృంగారం
బు సకీతచ్చేష్ట లెనసి • మోహనలీలం
దనరుసది నాయికగుటకు
ననువగు తద్విధము లెన్న • నది యొట్లన్నన్. ౩

. పురుషమనోనురాగరస
పుంజము మంజుకటాక్ష వీక్షణాం
కురవశవల్లిగా నెరప
గోరి విలాసము శేషము న్వాక
స్వారరుచి మోహనాకృతిఁ బొ

వంగు ననంగ ననంగ దేవతా
స్ఫురణఁ జెలంగునాయిక య
సుంధరలోన సమానవైఖరిన్.

గీ. అట్టినాయిక త్రివిధయై • యలరు స్వీయ
యన్య సామాన్య యన స్వీయయాత్మనాథు
నందె యనురక్త, యన్య గూఢా • న్యపురుష
రాగ సామాన్యవిత్తాను • రాగ యగును.

గీ. కష్టనిష్ఠురముల కోర్పు • గలిగి యాత్మ
భర్తృ యనురక్తి శీలంబు • బొలుపడగ
వలయు నెడ సేవ లానంద • కలన సేయు
స్వీయ దొరకుట భాగ్యంబు • చెలువునకును.

—: స్వీయా నాయిక :—

సీ. మదనమోహన కళా • స్పదదృగ్విలాసంబు
క్రేఁగన్ను లవధిగా • గ్రీడ సలుపఁ
జిత్తానురాగ సూ • చితమందహాసంబు
కెమ్మోవియందె యం • దమ్ము నెరప
సరసానుమోదభా • స్వద్వచోరచనంబు
పతిపీనులకె బంధుభావ మునుప
నతులలావణ్యాన • వ్యాకార చేష్టలు
పరుల కగోచర • ప్రతినఁ గరపె

—:అజ్ఞాతయావనయగునాయిక:—

చం. చెలులను గూడి కేళివన
సీమ విహారము సల్పువేళఁ దా
దొలఁగుపయింటలోఁ గుదురు
దోఁచిన లేచనుదోయిసూనముల్
దొలఁగక నంటుమొగ్గ లని
తొంగలియాడటఁ జేరుబంభరా
వళి యని బ్రోయఁగాఁ దొడగె
వారిజగంధి ముదారినవ్వగన్.

—:జ్ఞాతయావనయగునాయిక:—

కం. నడుమంత్రము కుచభారము
నడు మంత్రము సైఁపదనుచు నడు మందముగా
నిడు వాలుఁగంటి చూపులు
నిడువాలుఁగ లనఁగ జెలఁగు నేడు ముకుందా!

గీ. నవవయోలీల రతిభయాన్నతనవోఢ
యనఁగ సంభోగపరిచితి నభయవినయ
రూఢి నలరి విస్రబ్ధనవోఢ యనఁగ
ద్వివిధగతి జ్ఞాతయావన తేజరిల్లు.

—:నవోఢయగునాయిక:—

చం. నిలువదు చెయ్యిఁ బట్టి నను
నెమ్మి వసింపదు సెయ్యిఁ జేర్చి సం

పలుకదు మారుమాటఁ దమి
బాటిలఁ జూడదు వీడ దంశుకాం
చలకుచయుగ్మగుప్తము భృ
శంబుగ నెమ్మదిఁ బూను లజ్జనే
జలరుహపాణి తత్ప్రథమ
సంగమ మిష్టము గాదె శౌరికిన్. ౧౪

—: విస్రబ్ధనవోఢయగు నాయిక :—

కన్నులు మోడ్చి బాహువుల
గట్టిగ నీవియు హస్తపాళిచేఁ
గన్నె మెఱుంగుగుబ్బగవఁ
గప్పకుండఁగ మాటి సెయ్యపైఁ
దిన్నగ నిద్రఁ జెందినగ
తిన్ శయనించు లతాంగిసిగ్గు న
ద్వ్యన్నని చిత్తవృత్తి గాక
వింతమనోహర మాచరింపదే! ౧౫

ఇట్టిభేదంబుల • నేసఁగు ముగ్ధను జెప్పి
యధికలజ్జయుఁ గూర్మి నాత్మ నిండు
కొనుచు విస్రబ్ధన•వోఢకు నధికమై
యధికానురక్తియు • నలతి లజ్జ
నలరారుఁ దత్ప్రౌఢ•కన్ననుఁ గొంచమై
రాగంబు లజ్జ యే•ర్పడక నొక్క

నెట్టకేలకుఁ గోప మొక్కింత వొడము
…త్మలోపల మగ్నత • నావహింపఁ
…దనరుగుణమణి రుక్మిణి • దనుజవైరి
…గూర్జిత ప్రేమ మొనగూర్పఁ • కున్నె మిగుల? ౭
…స్వీయ మూఁడు విధంబులఁ • జెలగు ముగ్ధ
…యనఁగ మధ్యయనఁ బ్రగల్భయనఁగ నందు
…ఱావి లే మొగ్గకునుఁ బోలెఁ • దనువునందు
…నవ్యయౌవన మునువందు • నాతి ముగ్ధ. ౮

—: ముగ్ధానాయిక :—

అనుపమలీల మాధవస
మాగమనోచిత వేళఁ బ్రోదిఁ గాం
…దినలతకూనకుం జిగురుఁ
జెల్వపు మోవియు మొగ్గచన్నులిం
…పొసరెడు కమ్మతేనె మధు
రోక్తులు చంచల చంచరీక దృ
…ప్పనిశిత విభ్రమం బెసఁగె
కోమలకీర్తి వయోనిధానతన్. ౯

ముగ్ధ రెండువిధంబుల • మొనయు డకుఁ
…ౌడము యౌవన మెఱుఁగని • పువ్వుఁబోడి
…ములరు నజ్ఞాతయౌవన • యన నెఱుంగు
…ంతి జ్ఞాతయౌవన యగు నది • యెట్లటన్న. ౧౦

సమముగా నెమ్మది • సమకొల్పు భామిని
తిలకంబు మధ్యయై • తేజరిల్లు
కాంతుఁ డపరాధి యై • ధైర్యకలనఁ జేర
గేరడము లాడు దైన్యంబు • గీలుకొనిన
బేరజములాడు ధీరాది • భేదవశత
నదియె తద్విధ మెట్లన్న • ననువదింతు.

—: మ ధ్యా నా యి క :—

ఉ. వెన్నని గూర్చు నెచ్చెలుల
వెంబడిఁబోక పరాకుమీర నే
మిన్నకయున్న వానిముఖ
మేఁ గనుఁగొంటకు దక్కవోవృచోఁ
గన్నడమీర సిగ్గుఁగొను
కాంతుఁడు బట్టె యధేచ్ఛ నంచుఁ దాఁ
గన్నియ యేఁగి నిల్చెఁ దమ
కమ్మొనఁదాలిమి దోఁప మాటుగన్.

కం. జతమీర మోహపసతిన్
రతికేళీ నైపుణంబు • రమణుఁడు మిగులన్
మతిమెచ్చఁ గూడ నేర్చిన
సతి ప్రౌఢ యనంగఁ దెలఁగు • సరసస్థితులన్.

—: ప్రౌ ఢా నా యి క :—

సీ. పాకసరాధరస్వాద • మహిమానురాగాప్తి

ఘనశమంతకమణి • కలన మఱచి
శశినఖమోధర • గ్రహణ సంభ్రమములీలఁ
గట్టెత్తు కరబల • క్రమము మఱచి
కటితటిద్వయసమా • క్రమసంతసంబున
చక్రవిక్రమకళా • సరణి మఱచి
కంఠావలంబనో • ద్గమమోదవశమున
తనచేతి శంఖభా • వనము మఱచి
సారె మది మెచ్చి నిజకృత • సౌఖ్యగరిమ
మఱవక నుతించు శౌరితో • మదనశాస్త్ర
మర్మనైపుణిఁ బెనఁగె సమ్మదము మెఱయ
భూరిసౌందర్యసౌజన్య • భోజకన్య! ౧౯

గీ. ప్రౌఢ రెండుదెఱఁగులఁ • బరిఢవిల్లు
నెల్లటన్న రతిప్రీతి • నెసఁగునదియు
రతికళా మోదవశమున • మతి యొకింత
మఱచి సమ్మోహ యగునది • మదిఁ జెలంగు. ౨౦

—: రతిప్రీతిగల ప్రౌఢ :—

చం. చిగురు మెఱుంగు చన్నుగవఁ
జెక్కిన చిక్కని గోటిగుంపుతో
మొగమున ఘర్మశీకరస
• మూహము వాడకమున్న వెండియున్
వగఁ దళుకొత్తుచేష్ట రతి

వాంఛితుఁ గా నొనరించె మాధవున్
మగువ యొకింత లేఁదొగల
మాలిక వాడఁగఁ బారినం దమిన్.

—:రత్యానంద సంమోహ యగు ప్రౌఢ:—

ఉ. అక్క రతీశుఁ గన్నవిభుఁ
డక్కఱ నన్ బిగియారఁ గౌఁగిటన్
దక్కఁగఁ బట్టు నంతటనె
తాలిమి సైపని నామనంబులో
నక్కటికంబుతో మఱచి
యన్నియుఁ దత్కృప సౌఖ్య సంగతిన్
జొక్కినదాని కేపగిఁది
జొప్పడు నీపలు కాచరింపగన్.

కం. ధీర యధీరయు ధీరా
ధీరయు నన మధ్య మూఁడు • దెఱఁగులఁ జెలఁగున్
ధారుణిఁ బ్రౌఢయు నట్లనె
ధీరాధీరాదిభేద • ధీయుతి నలరున్.

సీ. పతి తప్పుసేసిన • మదిఁ గోపమున మధ్య
ధర గేరడములాడు • తెఱఁగు నాడు
పరుషవాక్యంబులు • పలుకు మధ్యాధీర
కంట నీరు వహించి • కఠినమాడు
మధ్యధీరాధీర • మదనకేళి నలంచుఁ
బతిని నెమ్మొయి దాఁచి • ప్రౌఢధీర

త్రాడనోదగ్ర మై • తనరు ప్రౌఢాధీర
  తాడనతర్జనల్ • దారసిల్లు
గుప్త మొనరించి నెమ్మను • కూట మియక
కలచు ప్రౌఢధీరాధీర • కాంతు నిట్టి
భేదషట్కంబు నన్యకు • బెరయు మాన
నియతములు గాన మానంబు • నెరయుకతన. ౨౪

—: మ ధ్య ధీ రా నా యి క :—

లతికాగార విహారహారివచనా
  లంకార మేపార నే
లతకూన న్నవియించితో యచటిలీ
  లాజాలలోలాళు లం
చితగానోల్లసనా స్తిం బ్రొద్దు జరపన్
  జెన్నొందిదే మేతెంచితీ
నతి మోహం బిటుజూప మాధవ! మదీ
  య స్వాంతవిభ్రాంతికిన్. ౨౫

—: మ ధ్యా ధీ ర నా యి క :—

మానము కృష్ణ! నీ వెడగు
  మాయల కేమి భవత్ప్రియాంగనా
నమనోభిమానని ర
  క్రికము మెక్కడ? యీని తాంతలో

లాలనతదీనవాక్యవిన
యాద్భుతు లెక్కడ? బోటి బంపమి
ధ్యానియతాప్తి నన్ను పరి
హాస మొనర్పఁగ నేగుదెంచితే!

—: మధ్యధీరాధీర :—

ఉ. చక్కనివారిలో మిగులఁ
జక్కనివాఁడవు నెమ్మనంబునన్
జక్కెర బొమ్మలందు దయ
సంధిలువాఁడవు గాన, కృష్ణ! ని
న్నక్కర లేనివాఁడ వని
యాడఁగఁజెల్లునె యంచుఁ గన్నులం
దక్కర నీరు నించె వని
తామణి గద్గదకంఠఖిన్నయై.

—: ప్రౌఢధీరా :—

ఉ. కలికి కృతాపరాధుఁ డగు
కంజదళాక్షుఁడు ధూర్తవృత్తిచే
వలువచెరంగుఁ బట్టుకొన
వచ్చిన రోషకషాయితాక్షియై
చెలులను కోప మగ్గలము
సేయు నెపంబున హూంకృతార్తిఁ దా

తల నూని చే వివల్చె సుమ
తల్పసమీపముఁ జేర కయ్యెడన్. ౨౮

చం. హరి సరిప్రొద్దువేళ నొక
యంకిలిలే కరుదేరఁ గాంచి, వి
ద్దురతమిఁ బోలెఁ దర్జనము
తోడఁ దదీయ భుజావలంబన
స్ఫురణము సోఁకనీక చెలి
పువ్వులదండ దమింపఁ దానికిన్
మొరసె మనోజచాపగుణ
ముఖ్యరవోన్నతి మీఱఁ దుమ్మెదల్. ౨౯

—: ప్రౌ ఢ ధీ రా ధీ రా నా యి క :—

ఉ. వచ్చుటెచాలు నంచు నిజ
వల్లభులన్ భజియింతు రంగనల్
హెచ్చినకూర్మిఁ గృష్ణ! విను
మీ రటుగాదు మదీయచిత్త మీ
వచ్చటఁ బాయకుండు వని
యెన్నివిధంబుల బాస లిచ్చినన్
మెచ్చదు చాలు తచ్చనలు
మిన్నక పొమ్మని దాఁచె నెమ్మెయిన్. 30

సీ. మత్స్యయు ధీరయు • మహిని ధీరాధీర

ముఖ్యభేదంబులు • మొనసి వెండి
జ్యేష్ఠాకనిష్ఠలై • చెలఁగి ద్వాదశభేద
ఘనతిఁ బెంపొందు నే • ర్పడఁగ నందు
పతి నతిస్నేహంబుఁ • బాటించునది జ్యేష్ఠ,
పతియు న్యూనస్నేహ • పరతఁ బొలుచు
నది కనిష్ఠయనంగ • నలరారు నెట్లన్న
మధ్యధీరా జ్యేష్ఠ • మరి కనిష్ఠ
యన సధీరధీరాధర • యష్ట లీల
లెసఁగి యుండును ప్రౌఢ • యిం పెసఁగ నిట్లు
త్రివిధభేద నిరూఢి చేఁ • దేజరిల్లు
వీరిరీతులు వేర్వేర • విస్తరింతు.

—: మధ్యధీరా జ్యేష్ఠాకనిష్ఠలు :—

చం. వనమునఁ గొమ్మ కొమ్మ చెలు
వమ్మున్నగ నీవయి సోలి వ్రాలఁగా
మనమున నెవ్వరిం దలఁచు
మాలిమి గల్గు నె యంచు సిగ్గునం
దనరు వధూటు లిర్వురనుఁ
దామరసాక్షుఁడు దేర్చె నొక్కతో
భనగతిఁ గాఁగలించి యొక
భామఁ గరంబునఁ బట్టి కోపముల్.

—: మధ్యాధీరాజ్యేష్ఠక నిష్ఠలు :—

. వగుపల్లయిుండ్ల కేఁగుచును
మార్గవశంబున వచ్చినాఁడ వీ
వగ లిటఁ జూప నంచుఁ దల
వాంచి తమిం దపియింపఁ దేర్చెఁదా
దగులు దలిర్ప శౌరి విరి
దండలు కొప్పున జుట్టి యొక్కతెం
దగు నిడి కొమ్మకొమ్మనుచుఁ
దాలిమి చేతి కొసంగె యొక్కతెస. 33

—: మధ్యధీరాధీరాజ్యేష్ఠక నిష్ఠలు :—

. నెన రొనగూడువాఁడ వని
నిమ్న లతాంగులు సన్నుతింపఁగా
నెనరు వహించవే యని గ
ణించగ నేటి కటంచు ఖిన్నవై
వనుఁ దనశాటి నొత్తి నయ
నంబులనీ రొకదాని నొక్కమా
విని కర మూని గారవము
నెమ్మి ఘటించె మురారి వేడుకన్. 3౪

• —: ప్రౌఢధరాజ్యేష్ఠక నిష్ఠలు :—

. వనమునఁ గూర్తు శౌరిఁగని

వారిజలోచన లిద్ద రీసునం
దన కెదు రేగు దేరఁదమిఁ
దార్కొనుపల్కుల గారవింపుచున్
జనువున నొక్కఁదానికను
సన్న యొనర్చినఁ జేతిసూనముల్
గొను నెప మొప్పఁగాఁ బెనఁగె
గుబ్బలు తత్తను వత్తమిల్లగన్.

—: ప్రౌఢాధీరాజ్యేష్ఠకనిష్ఠలు :—

చం. అలుక వహించి శయ్యపయి
నంబురుహానన లిద్ద రొక్కటన్
నెలకొని నిద్రఁబోలె శయ
నించిన యూహరి వచ్చి నెయ్యముస్
న్నలవడ నొక్కఁదాని మునుఁ
గవ్వలదాని నెరుంగకుండఁగా
నులువుగ దీసి చెంతఁదమిఁ
చొప్పడఁగాఁ బవళించెఁ దిన్నగన్.

—: ప్రౌఢధీరాధీరాజ్యేష్ఠకనిష్ఠలు :—

చం. నేరము లెన్ని యున్న నిజ
నేతలఁగూర్మి భజింతు రింతు లే
నేరములేని నీతగులు

నెమ్మది నైఁపడు సుమ్మటంచు పెం
పొంర ఘటించుకామినుల
నొక్కట హస్తము లూను నేర్పుచే
సారసనాభుఁడిచ్చె నొక
చంద్రనిభాస్య కనర్ఘ్య రత్నముల్. ౩౭

యీందారి స్వీయఁ జెన్నగు
భేదంబులు జెప్పి యువియుఁ • బెంపడువిధ మిం
మీఁదట వర్ణించెద రస
వేదులు బళియించి మెచ్చ • విశదస్మితులన్. ౩౮

గూఢముగ నన్యపురుషుల . గోరు సుదతి
యన్య యది రెండు భేదంబు • లగును కన్య
కయుఁ బరోఢయు ననఁగఁద • త్కన్య చేష్ట
లూను గుప్తత జనకాంద్య • ధీన యగుట. ౩౯

జనకాదు లీయ కున్నను
మనమున నొకపురుషుమీఁద • మమత దలిర్పన్
మనసిజవేదనగు ప్తతఁ
గన గన్యక యన్యమనఁగ • గణనం బయ్యెన్. ౪౦

—: క న్యా నా యి క :—

అరవిరివింతతావి యుద
యంబగులీల వయోవికాస మం

కరముగఁ దోఁచువేళ నొక
గోపకకన్య విలాసధన్యయై
చిరునగ వొప్పఁ జేరుహరి
చెల్మి ప్రియంబును గోరుతీరుగా
నొరపులు మీఱి దూరు
మది నూరక తాఁ దన కైసవాలరస.

ఆ. వె. బొట్టుకట్టువాని పొందు • మఱంబున
విశ్వసింప కెపుడు • విటునితోడ
నొరులెఱుంగకుండ • నుల్లాసమునఁ గూడ
నొరపుగోనఁగ దాఁప • రోఢయగును.

—: ప రో ఢా నా యి క :—

మ. అమలామోదర సోదయాంబునిధిఁ దా
నాలోల బాలాసిలా
గమమై యాయము నాతటస్థితలతా
గారంబుఁ దోరంబుగా
రమికింపై తగె నిండుఁ జీకటియుఁ దొల్తో
రం బయ్యె గోవిందుఁడు
ద్యమలీలాస్పదుఁ డేమి సేతు సఖి
యన్యాధీన నే నియ్యెడన్.

సీ. ఆపరోఢ జెలంగు • నారు భేదంబుల
ధారుణి గుప్తవి • దగ్ధ లనఁగ

లక్షితయనఁగఁగు • లట యన ననుశయా
నయనఁగ ముదిత • యనఁగ నందు
దగు గుప్తయూఢవి•ధముల నెట్లన వృత్తఁ
సురతంబు గోప్యంబు•నెరప బొంకుఁ
జూపునేర్పున వృత్తి•సురతగోపన యన
వర్తిష్యమాణ త•ద్వర్తనంబు
మరు గొనర్చిన వర్తిష్య•మాణ సురత
గోపన యనంగ నుభయంబు • గోపనంబు
తెలుగుఁగావింప వృత్తవ•ర్తిష్యమాణ
సురతగోపన యనఁగ వి • స్ఫురణ మెఱయు.   ౭౭

—: వృత్తసురతగోపన :—

చం. నిన్నటిరేయిఁ గన్నుఁగవ
నే ముకుళించినయంత శౌరి దా
మిన్నక పిల్చినట్లయిన
మేల్కని మోసము గాఁగ ధూర్తు లే
కన్నడగె నేయునో యనుచుఁ
గాచుక దాఁచుక యున్నదాని కో
కన్నియ నిద్రమందు లివి
గన్గొన నవ్వెడు చూడు మిమ్మెడన్.   ౭౮

—: వర్తిష్యమాణసురతగోపన :—

మః యమునాతీరని కుంజధామమున ప

ద్మాకమ్ముండు వేణుస్వనం
బమితామోదరసస్థితి న్నలుపఁగా
నచ్చోటి కాలింప సం
భ్రమలీలం జనునంతఁబూయు నట త
న్మందానిలుం డంచితో
త్తమగంధావళు లందుఁబోయునను కాం
తా! నేర మే మున్న దే!

—: వృత్తవర్తిష్యమాణ సురతగోపన :—

చం. కెంౘలిరాకు మోవిఁగని
కీర మనూనఫల భ్రమంబునన్గా
జెంది యొనర్చు చీరుటల
చేనెగు లాత్మ నొందుచున్
నందుకు నెక్కసక్కెమున
నట్లనె కావలె నెప్పు డంచు గో
విందుఁడుఁ బల్కెఁ దన్మహిమ
విందుమె కా నిజ మావహిల్లగన్.

గీ. ధారుణి విదగ్ధ రెండువిధమ్ము లెసఁగు
వాక్యములచేత సూచింప • వాగ్విదగ్ధ
యనఁగ, గ్రియచేత సూచనం • బాచరింపఁ
ద్రదగవుబాపించి సక్రియావి • దగ్ధయనఁగ.

—: వాగ్విదగ్ధయగు నాయిక :—

చల్లనిపువ్వు దేనియలఁ
జల్లు సదా విరిఁజల్ల ప్రోఁదిరం
జిల్లు నికుంజధామమునఁ
జెల్వమున న్విహరించువేడ్క లీ
వుల్లములో నెనంగి యిపు
డుజ్జ్వలలీల నొకండ వేగఁగాఁ
జెల్ల దటంచుఁ బల్కె నొక
శీతకరానన కంసవైరికిన్. ౪౯

—: క్రియావిదగ్ధ :—

కల్లరివాఁడు కృష్ణుఁడని
కందువ లత్తె వచించుకీలుఁ దా
నల్లములోపలం దెలిసి
యొయ్యన వాకిట కేఁగి బీగముల్
మెల్లనఁగా హరించి యొక
మీనవిలోచన నీటనేర్పు సం
ధిల్లఁగ వైచి నిద్రతమిఁ
దేలువిధంబున నుండె పాన్పునన్. ౫౦

ోపనాయాస మొందక • కూర్చుసౌఖ్య
మనుభవముఁ జెందు లక్షిత • యాత్మలోన
విటు లనేకులఁ గోరిన • వెలది కులట,

వీరిరీతులు-వేశ్వర • విస్తరింతు.

—:లక్షితానాయిక:— ౮౧

ఉ. భూతభవిష్య ద్ధర్మముల
ఘోడుము లవ్విధిపూర్వకంబు లే
నీతెరి వానికై తగవు
లెన్నుచు వెన్నునిదూరు కూరుముల్
దాతు మటంచుఁ భూన్కి మదిఁ
దార్పఁ బ్రయాసమె కాని సౌఖ్యవి
ఖ్యాతి ఫలింప దాట చెలి
యూ! పదవే పదవేగ మేర్పడన్. ౮౨

—:కులటానాయికోదాహరణము:—

ఉ. కాంత లనేక లొక్కయుడు
కాంతునిఁ గంతుని కేళిలోపలన్
వంతుల వెంబడిం గలయు
వారలకోరిక లెట్లు దీరునో
కాంతరో! నాకు నట్టియుడు
కాంతు లనేకులు గూడ నబ్బినం
గొంతకుఁగొంతయైన మది
కోరిక తీర దటంచు నెంచెదన్. ౮3

గీ. వర్తమానగృహాభావ • వశత భావి
నిలయఘటనానుమానా ప్తి • నిజనిరూపి

యుంబునఁ బతిలేమి • నెలయు శంక
యాన మూఁడువిధంబు • లావహిల్లె. ౫౪

—: ప్ర థ మా ను శ య న :—

ఁదరిల్లు నిండనుక
నిమ్మగ నిమ్మగు మాధవాప్తి ను
త్రలీల సుద
తీ! యిపుడే మొకో మాధవాప్తి నిం
ను పూర్వపత్రవిగ
తాకృతినంచు భ్రమించు నమ్మదిన్
వఘూటి కుంచె నిజ
కోమలదేహము వెల్ల బారగన్. ౫౫

—: ద్వి తీ యా ను శ యా న :—

ంతీనివహ ప్రమోదవహ రం
గత్తుంగభూజావళీ
ారామము లెన్ని లేవు; హరిలీ
లాస్థేల నోద్వేలని
ష్ప ప్రచయాభిరామములు లే
మా! జేల చింతింప నో
తీ! భవిదానసంబు తెలుపె
క్షాన్ వెక్కసంబొ తమిన్. ౫౬

—: తృ తీ యా ను శ యా న :—

ఉ. నం దగు వేళ నంద మగు
చందమునం జని యానపెంపునం
గెందలిరాకు తీనపొద
క్రిందఁ గెలంకులఁ జూచి విన్ననై
యిందునిభాస్య తా మఱలి
యేఁగుచుఁ బల్లవహారశోభితల్
నందసుతుం గనుంగొని వె
తందక నంగవ నించె బాష్పముల్.

కం. తనచెలి దములకు నన్నియు
నొనగూడి సహాయ మగుచు ♦ నూర్జితలీలం
గనుపట్టఁ జెలగుమానిని
తనరారు న్ముదితయనఁగ ♦ ధర నెల్లన్నన్.

—: ము ది త :—

ఉ. మందకు బోయెనామగఁడు
మామకుఁ జూపులు మంద మత్తకున్
ముందుగఁ దోరపుం జెవుడు
మోహనరూపధురుండు కృష్ణుఁ డిం
పొంద సమీప గేహమున
నుజ్జ్వలలీల వసించి యుండు నో
యిందునిభాస్య! నెమ్మది న

దీప్సితముల్ ఫలియింప కుండునే! ౫౯

విత్తమాత్రాభిలాషచే ♦ విశ్రుతముగఁ
జిత్త మిచ్చినరీతినిఁ ♦ జేసి వగల
విటు లనేకుల మెప్పించి ♦ వేడ్క నెరపు
జాణ యై మించుసామాన్య ♦ సరసలీల. ౬౦

—: సామాన్య :—

సీ. సిరి గలమేఁటి కృష్ణుఁ డీలు
జేరిన కోరివలీన నెవ్వగల
గరపు కటాక్షవిభ్రమము
కర్ణయుగంబున కర్థలాభముం
గర మెఱిగించుఁ జన్నుగవ
గాఢతరస్వరమేళనోన్నత
స్ఫురణముఁ దెల్ప నొక్క వెల
బోఁటి చెలంగిన సంగరాగమున్. ౬౧

తెలియ స్వీయకు నన్యకు ♦ ధీరతాది
భేదములు గల్గురీతి నొప్పిదము గాఁగఁ
దనరు సామాన్యవనితకుఁ ♦ దద్విధంబు
లెల్ల మానవిదుతములై ♦ యొసగుకతన. ౬౨

తిపురుస్వీయాది నాయికా ♦ త్రితయమందు
నన్యసంభోగ దుఃఖిత ♦ యనఁగ వక్ర

వచనగర్విత యనమాన • వతి యనంగఁ
త్రివిధరీతులు వేర్వేఱఁ • దేజరిల్లు.

సీ. ఇనుఁ డన్యకాంతతో • నెనయుచిన్నెలు గాంచు
మాత్రనే కోపంబు • మదినిఁబూను
ఖండితయై యలు • కాంతమాత్ర వ్యంగ్య
కోపప్రకాశ నాటోప లైన
ధీరాదులును గాక • తెలియఁ బరస్పరా
జ్ఞాతిలంఘనరూప • మైనప్రణయ
మాన మన్యాసంగ • మప్రముఖోద్భవే
ర్ష్యామాన మీరెండు • నావహించు
మానవతి గాక భిన్నధ • ర్మముల వేరె
తెలుపున పరాంగనాసంగ • చిహ్నలరసి
యెదను సంతాప మొందు న • య్యిందువదన
యన్యసంభోగదుఃఖిత • యనఁగఁబరఁగు.

—: అ న్య సం భో గ దుః ఖి తా స్త్రీ యా.

చం. సరసముఁ జెందగా గుజుకు
చంబుల గంధపుపూఁత డిందనీ,
తురు మరవీడి వెన్నొరయఁ
దోయములాడెటు వచ్చినాఁడ?
తెరవున కద్దమాచు సరయు

ధృష్టుఁడు గృష్టుఁడు ధూఁకె కాక నీ
వలిగిన దాని కింతతడ
వై చన నేటికి మానినీమణీ! ౬౫

—: అన్యసంభోగదుఃఖితాపరకీయా :—

చం. వనమున కేఁగితో చెలియ
వాడిన దియ్యెడ నెమ్మొగంబు నీ
తనువు నలంతమై సొలసెఁ
దద్విటపానుగత క్రమంబునన్
దనివి వహించితో యచటఁ
దార్కొను మాధవయోగ మంచు వం
చన నను వీడి నీవరుగు
సాహస మెంతని యెంతు నెమ్మదిన్. ౬౬

—: అన్యసంభోగదుఃఖితాసామాన్యా :—

చం. పనిచినదానికిం బ్రియము
భావమున న్ఘటియించుదాన వై
నెన రొనఁగూడఁగాఁ బిలువ
నేర్పరి వాటకు దూతి మెచ్చి నీ
కెనయఁగఁ జంద్రరేఖ లివి
యిచ్చిన మెచ్చెద లేమి మేలు నేఁ
గనుఁగొని యుప్పు దాపనుల

ధృష్ణుడు గృష్ణుఁడు దాఁకె కాక నీ
వలిగిన దాని కింతతడ
వై చన నేటికి మానినీమణీ! ౬౫

—: అన్యసంభోగదుఃఖితా పరకీయా :—

చం. వనమున కేఁగితో చెలియ
వాడిన దియ్యెడ నెమ్మొగంబు నీ
తనువు నలంతమై సొలసెఁ
దద్విటపానుగత క్రమంబునన్
దనివి వహించితో యుచటఁ
దార్కొను మాధవయోగ మంచు వం
చన నను వీడి నీవరుగు
సాహస మెంతని యెంతు నెమ్మదిన్. ౬౬

—: అన్యసంభోగదుఃఖితా సామాన్య :—

చం. పనిచినదానికిం బ్రియము
భావమున న్ఘటియించుదాన వై
నెన రొనఁగూడఁగాఁ బిలువ
నేర్పరి వాటకు దూతి మెచ్చి నీ
కెనయఁగఁ జంద్రరేఖ లివి
యిచ్చిన మెచ్చెద లేమి మేలు నేఁ
గనుఁగొని యుప్పొ డాపనుల

కాపరిశీలము లాత్మ మెచ్చెదన్.

గీ. ఆత్మనాథుండు సలుపు ప్రేమాతిశయము
తనకుఁ గలిగిన దెహాసాం దర్యగరిమ
వక్రవాక్యంబులను దెల్పు వాలుగంటి
యువని వక్రోక్తిగర్వితయనఁగఁబరగు.

గీ. అదియు రెండువిధంబుల నలరుఁ బ్రేమ
గర్వితయనంగ సౌందర్యగర్వితనఁగ
బరగు యౌవనగర్విత ప్రముఖభేద
కలన మింపొందు రెండవ కాంతయందు.

—: స్వీయా ప్రేమగర్వితః—

చం. అతులిత భూషణావళు
లనంతము లున్నను సంతతంబు స
ఖ్యతి ధరియింపఁగానియఁడు
మ త్తనుసవ్యవిలాససంపదల్
మతి ననురాగ మేర్పడఁగ
మాటికిఁ గన్గవఁ బారణంబుగా
చతురతఁ జూడ నడ్డ మని
సారసలోచనఁ డంబుజాననా!

—: స్వీయా సౌందర్యగర్వితా:—

ఉ. నాసరిసోయుగంబు గల
నాతులు దామ యమోహచిత్తుఁగాఁ

జేసి సరోజనాభు నెడ
    సేయక నాత్మదశానువర్తిఁగాఁ
జేసికొనంగఁ జూచి, తమి
    చే నిలు జొచ్చిటు దెచ్చుకొంటి నా? ౨౧
యేసవతుల్ ననుం దడవ
    నేమిటికే? తగవేమ్మి నెచ్చెలీ?

—: అన్యాప్రేమగర్వితా :—

క. అవ్వల కోర్వ్వజాలఁ గద
    రా పదరా యెదు రాని కంచు నే
నవ్వాలగాఁ దొలంగ లల
    నాకలనా కలనైన నిన్నె కా
కెవ్వరి నే దలంప నని
    రొంప విని యేమని యే నుతింతు నేఁ
డవ్వన జాయతాక్షు ప్రియు
    మానయ మారయు మానినీమణీ! ౨౨

—: పరకీయాసౌందర్యగర్వియు :—

ఉ. ఎక్కడఁ జూచినం దలగ
    నీయక నడ్డము వచ్చివచ్చి న
న్నక్కఱ అభిమానఁ గాంచు జల
    జాక్షుని యొంటనఁజాల నట్లు రా
మక్కువఁ జూచి నన్ను నెడి

మాటల కోర్వఁగఁ జాల, నయ్యయో!
చక్కఁదనంబె నాకుఁ బగఁ
జాటఁగ నయ్యెగదే తలోదరీ!

—: సామాన్య ప్రేమగర్వితా :—

శా. భామా! నామదిలోఁ బ్రియం బెఱిఁగి గో
పాలుండు ముక్తామణి
స్తోమాదుల్ తను దా నొసంగి వశుఁడై
సొంపొప్ప నన్నేలఁగా
నామేల్ సైపఁగలేని కాంతలు ప్రియ
త్వం బొప్పఁగా వంత లే
మేమో తా మొనరించు ఏకొదువ నా
కింతైన నన్వంతుకే?

—: సామాన్యా సౌందర్యగర్వితా :—

ఉ. బాళి మనంబునం జెలఁగ
బంకజనాభుఁడు నన్ను మాటికిన్
బాలరో! నీవు రంభసరి భామిని
వంచుఁ దలంపు సేయ న
య్యేలినసామిమాటకు
నే మనఁజాలను గాని దాని నా
మ్రోలకుఁ దేరఁ గన్నవగ
మూత యొనర్చక చూడ కుందునే!

—: యౌవనగర్వితయగు నాయిక :—

కం. చిత్తజగురుఁ గనుఁగొని చెరఁ
నత్తఱి నేమాఁటుకొనఁగ • నటునిటుఁ దొలగన్
గుత్తములై తగు నాచను
గుత్తులె చూడంగఁ గోరు • గూఢిమిఁ జెలియా!

గీ. సరవి సౌభాగ్యచాతుర్య • సౌకుమార్య
గర్వితాద్యుల నిటుల త • ద్గర్వకలన
లెఱిగి వేర్వేర లక్ష్యంబు • లేర్పరించి
తెలుపఁగాఁ దగు నాయికల్ • తేటపడఁగ.

సీ. సరసునిఁ దప్పుసూ • చన సేయుచేష్టయే
మానంబు నది లఘు • మధ్య మగును
భేదంబు లను మూఁడు • విధము లౌ విభుఁడన్య
సతిఁ జూచుటాది నె • సంగు రోష
మగు లఘు వదియు న • బ్బాట నెయ్యం బగు
ప్రియుఁడు వేరొకలయింతి • పేరు భ్రాంతిఁ
దలఁచుటచేఁ బుట్టు • నలుక మధ్యమ మది
నెది శపథాద్యుప • నేయ మగును,
చెలువున పరాంగనాసంగ • చిహ్న లఱయు
నడరుకోపంబు గురుమాన • మదియుఁ బాద
వందనాద్యు పనేయమౌ • వరుస వీని
తెలుఁగు లెల్లను వేర్వేరఁ • దేటపరతు.

—: లఘుమానవతీస్వీయా :—

చం. వనరుహనాభుఁ డాచెలియ
వాకిటిముంగటఁ దోఁగి తోఁగి చూ
చినయది చెప్ప నేమిపని?
చెల్వరో చెల్వు లనేకకామినీ
జనపరిరంభు లౌట సహ
జం బగుఁగాన మదీయమానసం
బనితరలీల వానియెడ
నన్నిటి గట్టి యొసర్పఁగాఁదగున్.

—: మధ్యమానవతీస్వీయా :—

ఉ. పేరొకతైన యొం డొకతె
పేర ననుం బిలువంగఁ జెల్ల దీ
పూరక పొమ్మటన్న చతురో
క్తులచే శపథంబు లాడినం
దేరదు నామనం బిపుడు
తేరకు నన్నలయింప నేల నో
సారసనాభ! నీవగలుఁ
జాలును మే లొనగూడ దిచ్చటన్.

—: గురుమానవతీస్వీయా :—

ఉ. బాళి మనంబునం జెలఁగఁ
బంకజలోచనుఁ డిల్లుఁ జేర ద

శ్ఫాలతలంబునందుఁ గను
    పట్టినయావక శోణరేఖ నీ
లాలక చూచె నైజనయ
    నాంతయుగామితశోణరేఖలు
ద్వేలతదీయ దేహసము
    దీరితనీలిమఁ గెంపుసేయఁగన్. ౮౧

—: లఘు మానవతీ పరకీయా :—

౦. మేలా యెు డానివాకిట
మేలంబు లోనర్పు వగల, మేలిచ్చోటన్
జాలు నిఁక నారుదూరులు
చాలఁగ నే నోర్వఁజాలఁ, జను గోపాలా! ౮౨

—: మధ్యమానవతీ పరకీయా :—

౬. పిలిచితి వేమి యాలలన
    పేరిట నం చలుగంగ నేల? నీ
నలుగు రెఱుంగకుండ నని
    నాదెస బొంకెద వే నెఱుంగనే
జలరుహనాభ! నీవగల
    చైదము లమ్మక చెల్లఁ నమ్మికల్
కలుగునె? చాలుఁజాలునిఁక
    గానివి పోనివి జెప్ప నేటికిన్. ౮౩

ఉ. అందఱు విందురో యనుభ
యంబున నూరక యున్న నెందుకో
సందుకొనంగఁ జూచెదవు
సైపము పైఁబడి యేవెలంది నీ
పొం దొనఁగూడి గందపొడిఁ
బూసెనో దానికె కాక మాఁకు నీ
కందువ సేత లేమి కొఱ
గావు ముకుంద! తలంగు మవ్వలన్. ౮౪

—: ల ఘు మా న వ తీ సా మా న్య :—

ం. నీ విచ్చుదాని కలరుచు
నీవిచ్చులతాంగిఁ జూచి నిలువక యుచటన్
నీ వేల వచ్చి తిచటికి
నీ వెలఁది న్గానె? కృష్ణ నే నెం దున్నన్. ౮౫

—: మ ధ్య మా న వ తీ సా మా న్యా :—

కం. ఇచ్చే యీవికిఁ దోడుగ
మెచ్చితివే లలనపేరు మేలాయెఁ గదా
యిచ్చోట బాస లేటికి
నిచ్చలు మున్నాపె కతకె యేఁగుము కృష్ణా! ౮౬

—: గు రు మా న వ తీ సా మా న్యా :—

ఉ. జీవన మేమి బాఱి సర
సీరుహలోచన నీవు వేడ నాం

ప్రైన నిచ్చెదను
చేసిన తప్పిదలోన సైఁచిరా
కాక్షు! పట్టు మని
చిక్కనిచన్నవఁ గాస్కబెట్టకే
ముసందు మేరువుగ
భావన సేసెద వాని నియ్యెడన్. ౧౭

మా సాంతర్భావము
యంగా వైమనస్య • మాదిజెలంగుచ్
ులయెడ మానంబులు
సం దెలియంగఁ బోలు•వాని రసజ్ఞుల్. ౧౮

యొక్కతె ముగ్ధ్య • మొనయు ధీరాధీర
ముఖ్యభేదంబులు • మూఁడు మఱియు
ష్ఠకనిష్ఠలై చెలగెను షడ్భేద
ముల నిట్లు ప్రౌఢకు • గలుగు నారు
ము లీగతి స్వీయ • వెలయుఁ ద్రయోదశ
భేదంబు లన్యకుఁ • బెరయు కన్య
ము బరోఢయనంగఁ • గలభేదముల రెంట
సామాన్య యొకతె యీ•సరణి నెన్న
ి షోడశనాయికల్ • వారు నూట
రువదెనిమిది భేదంబు • లెనసి రెట్టు
నఁ బ్రోషితభర్తృకా • ద్యష్టభేద
న నొక్కరునొక్కరి • కలుగుచేన. ౧౯

...న మైన నిచ్చెదను
చేసిన తప్పిదలోన సైఁచిరా
...దళాక్షు! పట్టు మని
చిక్కనిచన్నవఁ గాస్కబెట్టకే
...వముసందు మేరువుగ
భావన సేసెద వాని నియ్యెడన్. ౮౭

...మా సాంతర్భావము
...రయంగా వైమనస్య • మాదిజెలంగుక
...రుణుల యెడ మానంబులు
...రసం డెలియుఁగఁ బోలు • వాని రసజ్ఞుల్. ౮౮

...ధ యొక్క తె మధ్య • మొనయు ధీరాధీర
ముఖ్యభేదంబులు • మూఁడు మఱియు
జ్యేష్ఠకనిష్ఠ లై చెలగెను షడ్భేద
ముల నిట్లు ప్రౌఢకు • గలుగు నారు
విధము లీగతి స్వీయ • వెలయుఁ ద్రయోదశ
భేదంబు లన్యకుఁ • బెరయు కన్య
...యు బరోఢయనంగఁ • గలభేదముల రెండు
సామాన్య యొకతె యీసరణి నెన్న
నైరి షోడశనాయికల్ • వారు మూట
యిరువదెనిమిది భేదంబు • లెనసి రెట్లు
లనినఁ బ్రోషితభర్తృకా • ద్యష్టభేద
కలన నొక్కరునొక్కరి • కలుగుకతన. ౮౯

గీ. మఱియు వారలు నుత్తము • మధ్యమాధ
మంబు లగు భేదముల గణ•నంబు సేయ
నబ్ధిగజవహ్నిసంఖ్యాక • లైరి యగుట
నిందు నయ్యష్టభేదంబు • లెట్టి వనిన.

మ. అమితానందనిదాన దానవసమూ
హారణ్యదావానలా
సమచక్రోల్లసమాన మానసకృత
ప్రవ్యగ్ర సంపూరితో
ద్యమకారుణ్యసదీన దీనజనసం
తానావనోద్ధార సం
భ్రమచేతస్స్ఖలమాన మానవమహో
రాగానుకూలాస్పదా!

కం. సురనారీజనభాసుర
కరకింకణ రత్నరుచిర • కాంచనమయచా
మరవీజిత భవపూజిత
మరుధరణీ కృతపయోధి • మహిమైకనిధీ!

స్రగ్విణి:- శారదాబ్జేక్షణా • సాధుసంరక్షణా
చారణోద్యన్నుతా • శార్ఙ్గచాపోన్నతా!
ధారుణీకన్యకో • దారనేత్రాంచల
స్ఫారవీక్షోదయా • ద్భావసోమాశయా!

గద్య. ఇది శ్రీమద్రామభద్ర కరుణాకటాక్షలబ్ధ కవితాచమ
త్కార వేముతుర్తికులాలంకార కౌండిన్యసగోత్రపవిత్ర
వేంకనార్యపౌత్ర సాధుచారిత్ర మంగళగిరిపుత్ర
వినయగుణధుర్య వడ్డికవివర్య ప్రణీతం
బైన శృంగారరసాలవాలం బను
సరసలక్షణ ప్రబంధంబునందు
ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు.

శృంగారరసాలవాలము - తృతీయాశ్వాసము.

కాకుత్స్థ కులాంబుధి
రాకాహిమధామ విజిత•రక్షస్స్తోమా!
శ్రీకంఠవధూనిరత
శ్రీకరజప మంత్రనామ • శ్రీరఘురామా! ౧

అవధరింపుము తనవేము • లాననంగ
లక్షణంబులు లక్ష్యముల్ • లలితఫణితిఁ

దనర నయ్యష్టభేదముల్ • దారసిల్లి
నాయికారీతు లెల్ల వ•ర్ణన మొనర్తు.

—: నాయికాభేదములు :—

గీ. కలరు ప్రోషితభర్తృక • ఖండిత కల
హాంతరిత విప్రలబ్ధోత్క•లసఁగ వాస
సజ్జ స్వాధీనపతికాభి • సారిక లన
వీరి ముఖ్యవిధంబులు • విస్తరింతు.

కం. పతి మిన్నక దేశాంతర
గతుఁ డైనన్ భిన్నభావ•గతిఁ జింతిలు ప్రో
షితభర్తృకచేష్టలు త
త్సతికి దశావస్థ లగును • తగ నెఱిగింతున్.

—: ముగ్ధాప్రోషితభర్తృకా :—

చం. హరి పరదేశ మేఁగి తడ
వాయె నటంచు సఖీమణుల్ బర
స్పర మెఱిగించుచోఁ బొడము
బాష్పకణంబులు దాఁచెనొయ్యనన్
శిర మటు వంచి కంఠమునఁ
జెందిన గద్గద భిన్నభావమున్
మఱిఁ గొనరించె మానగతి
మానిన మానిని సిగ్గు పెంపునన్.

—: మధ్యా ప్రోషితభర్తృకా :—

వనరుహనాభుఁ డెన్నటికి
వచ్చు నటంచని వేడ జాలకం
గనకనిభాంగి నెచ్చెలినిఁ
గన్గొని యక్కరో నేడు గంటివే
మునుపటి కంకణంబు లివి
ముచ్చట నే ధరియింపఁబోవ దా
మినుమడియయ్యె హస్తముల
నించుక నిల్వ విదేమి చోద్యమో! ౬

—: ప్రౌఢా ప్రోషితభర్తృకా :—

ఊరికిఁ బోయి రాఁడు పురు
షోత్తముఁ డంచుఁ దలంచునంతనే
మారుఁడు క్రూరుఁడై నిశిత
మార్గణజాలము నాదునెమ్మెయిన్
దూరగ నేయు నే నతని
దూరగ విభ్రమ మంచు నీవు న
న్నారక తెల్పవచ్చెద వ
యో చెలి! నాయెడ లేనెఱుంగనే? ౭

—: అన్యా ప్రోషితభర్తృకా :—

హరి పొరుగూరి కేఁగె నని
యాలి రహస్యముఁ దెల్ప నాత్మలో

నిర వగు తాప వేదనను
    హింపగ నచ్చపు తార హారముల్
బలు వని తీసి బోటిబడ
    నైచె సుహృజ్జను లేమి బంచినన్
శిరముఁ గదల్చు గాని చెలి
    చెప్పదు తా బదులించు కేనియున్.

—:సామాన్య ప్రోషిత భర్తృకా:—

ఉ. ఊరకెం బోయిరాఁడు ప్రియు
    డోత్తముఁ డంచుఁ బసిండిగిండిలో
నీరము జల్కి కన్గొనల
    నిక్కము భిన్నయుపోలె నూర్చుచుం
జేరి తదీయచారుఁ డది
    జెప్పలిట్లనె వగ నొంద కేలఁ దా
హారముఁ బూని నాకుఁ గోర
    యానె ధరించఁగ నంచుఁ బల్కుచున్.

గీ. నాథుఁ డన్యసంభోగ చిహ్నాలను జేప
కడ నరుగుదేర వగ నొందు ఖండి తదియు
నస్ఫుటాలాప తాపచిం తాతిరోష
ముఖ్యచేష్టలచేఁ జిత్తమునఁ దపించు.

—:ముగ్ధా ఖండి త:—

కం. ఉదయమున వచ్చుకృష్ణుని

గాఢ దోఁచిన కుంకుమాంకమే మని యాడుగన్
మదిఁబూని బోఁటికి కన్గవ
ముదమునకుం బోలె సతఁపుమాసం గేలన్. ౧౧

—: మధ్యా ఖండితా :—

ఉ. ప్రొద్దున నేగుదెంచు యదు
పుంగవు దీర్ఘ నిరీక్షణంబులన్
నిద్దురమంపుఁ జూచి నిజ
నిర్మలనేత్ర పయోరుహంబులన్
దద్దయుఁదోఁచు బాష్పజల
ధారలు తా ముఖమజ్జనంబుతో
ముద్దియ ద్రోసె తాపభర
మున్ మది సిగ్గును సగ్గలింపగన్. ౧౨

—: ప్రౌఢా ఖండితా :—

మ. అరవిందాసన నందనందనుని నే
త్రాబ్జోజ తాంబూలబిం
దుర రేఖారుణ కాంతిఁ గన్గొని మదిన్
దోషాయమానాతికో
పరసావేశముఁ బూని హారమణిఁ జూ
పట్టంగ కెంగేల ని
ష్ఠురతన్ బువ్వుల జాఱు పైఁట చెలఁగో ౧౩
ష్ణ న్మ్రాలు నిండారఁగన్.

—:అన్యాఖండితా:—

కం. హరిమెడను గాజునొక్కులు
బరికించి పరాపవాద•భయమునఁ జెలి ని
ష్ఠుర మాడక దూతిం గని
తరళాక్షుల నీరు నించి•తపియించె మదిన్.

—:సామాన్యాఖండితా:—

ఉ. మిన్నక వాసనల్ హరికిఁ
మేన సమృద్ధిగఁ బర్వ నేమి యం
చు న్నిను వేడ నేమి పని
సూనృతవాదివి నీవె కృష్ణ! నీ
మన్నన జాలు ము న్నొన
గు మాదుకోలంములు గా మదర్థ మీ
క న్నిను వీడ నంచు కట
కంబు దెమల్చె లతాంగి యవ్యోడన్.

గీ. పతిఁ దెగడి మీఁద పరితాప•భరముఁ బూను
చెలియ కలహాంతరిత; దాని•చేష్ట లరయ
భ్రాంతి సంతాపసమ్మోహ•భాషణాది
చంచలాశ్వాసముఖములై•మించు మిగుల.

—:ముగ్ధాకలహాంతరితా:—

ఉ. చేరగ వచ్చుకృష్ణు నెడ
సేయఁగఁ జేసిన యాత్మ చేష్టల

వ్వారికిఁ జెప్పజాల కల
వల్లభునిం దయఁబుట్ట వెండియున్
నారిమి సేయు నోర్పుగయి
కొంటకుఁ జాలక నెమ్మనంబునన్
వారిజగంధి తాప మని
వార్యగతి న్వహించుప నిమ్ముగన్. ౧౭

—: మధ్యాకలహాంతరితా :—

అలుక మనంబునన్ హరికి
నావహిలన్ రచియించుచేష్టలీ
చెలులు వినంగ నే నిపుడు
చెప్పకతీరదు చెప్పబోయినన్
బలితపుసిగ్గు నా కొకటి
పొల్పడియున్నది యేమి సేతు నం
చలమినచింతఁ జెప్పఁ దడ
వాడును వీడును బోటి చెప్పటల్. ౧౮

—: ప్రౌఢా కలహాంతరితా :—

అనురాగంబున నేఁగుదెంచుహరి నే
నవ్వేళ బోనాడుధై
ర్యనిరూఢస్థితి నొందువీడనో మనం
బత్యంత తాపానలం
బునఁ దొట్రిల్లెడు మీఁదెఱుంగని వృథా

బోధాభిమానాత్మ లెం
మనసుఁ జూడ న్బరితాప వేదనలచేఁ
దొట్రిల్లగా కుందరే!

—:అన్యాకలహాంతరితా:—

చ. పురుషుని రోసి బాంధవుల
బుద్ధు లబద్ధము లాచరించి యిం
పారయుగ మాధవుండె పురు
షోత్తముఁ డవ్విభుఁ గూర్చు బుద్ధియే
పర మని నమ్మి, నే నతనిఁ
బాయఁగఁ జేసె వియోగబాధచేఁ
దరుణి! వహింపఁజాల నిఁకఁ
దత్సుఖమార్గము గూర్పు వేడెదన్.

—:సామాన్యాకలహాంతరితా:—

శా. మావా రందఱు నన్ను భాగ్యవతిఁ గా
మన్నించి గారాబముల్
గావింపం దగుదాన నిశ్చయముగాఁ
గారుణ్యముం జేయు న
గ్గోవిందున్ విడనాడఁగాఁ బలికి యె
గ్గు ల్మీర సంతాప మి
క్లేశం జెందగ నోఁచుజన్మ మిది బో
టీ! యేల నే యుండగన్?

తృతీయాశ్వాసము.

—:విప్రలబ్ధాలక్షణము:— ౨౧

క. ప్రియుఁడు సంకేతగృహమునఁ । బెరయ కునికిఁ
జింతిలును విప్రలబ్ధ త । చ్చేష్ట లశ్రు
పాత నిశ్వాస నిర్వేద । భావ మూర్ఛ
నాళిజన కృతోపాలంభ । నాదు లగును.

—:ముగ్ధా విప్రలబ్ధా:— ౨౨

ఉ. ఆసలు బాస లిచ్చి కప
టాత్మసఖుల్ పొదరిల్లుఁ జేరఁగాఁ
దీసిన యందు నిందుముఖి
తెల్లమిగా హరిలేమిఁ జూచి ని
శ్శ్వాసముతోడుత న్మరలి
వచ్చు నెడన్ మరలింప దచ్చటన్
భాసిలు చంచరీకముల
బారు గనుంగొను పేర దృష్టులన్. ౨౩

—:మధ్యా విప్రలబ్ధా:—

ఉ. కేళిగృహాంతరస్థలినిఁ
గృష్ణునిఁ గానక చింతనొందు న
బ్బాలిక తాపవేదనలు
పార్శ్వములం జనుదెంచు తత్సఖీ
పాళి కొకింతయుం దెలియఁ
బొల్పడు బొల్పడ దించు కేనియున్

జాలుఁగ నూర్చుచోఁ నదియు
సంకుచితం బొనరించు నవోఢన్.

—:ప్రోషిత విప్రలబ్ధ:—

కం. హరిలేమి కేళిగృహమున
భరితాధిక తాపశిఖిని ♦ బాలానిలుడున్
దరికొల్పి చక్రినామ
స్థిరసంస్తుతిఁ జేసె సుదతి ♦ చేతోధృతిచేన్.

—:అన్య విప్రలబ్ధ:—

ఉ. పామును చీముఁగా ధృతిని
పాదము లూని ఘనాళిగర్జన
స్తోమముఁ జీరి కేకొనక
సుందరి యేఁగిన కుంజసీమ న
త్తామర సాక్షుఁగానమికిఁ
దాపభరంబునఁ జీమ పాముఁగా
నామెుగి లంతకోగ్రమహి
పాగ్రముగా వెరపందు మళ్లుచోన్.

—:సామాన్య విప్రలబ్ధ:—

కం. హరిలేమి విరిగృహంబున
హరిణేక్షణ తన గృహంబు ♦ నర్థములేమిన్
గురియించి తాపభరమున
పరిపరి దపియించె వికల ♦ భావములోడన్.

తృతీయాశ్వాసము.

అదిగోఁ డింటికి రానున్న • నాత్మఁ జింత
అలముసతి యుత్క–చేష్టల • పరతిభాష
నాంగజుం భగణాకృష్టకం • పాలిరుదిత
విదితముగనా ద్యవస్థలై • విస్తరిల్లు.

—: ముగ్ధోత్కా :—

కం. ఈ వేళ కైన యింటికి
గోవిందుఁడు రాఁ డటంచుఁ • గోమలి మదిలో
భావించు విరహ మేర్పడ
నేవెలఁదుక వేడ దించు • కేనియు లజ్జన్.

—: మధ్యోత్కా :—

కం. వనదభయా ప్తిచేత నిలు
వఁగ సఖి పోయెనో లేదో పోయినఁగా
వనరుహనాభుఁ డేమయిన
వారనియుల్క వహించి రాను పో
మ్మనియెనో నేను రాఁ డనుచు
నంగన కన్నుల బాష్పబిందువుల్
బనపడ నించెఁ గర్ణగత
పద్మరజః పతనచ్ఛలంబునన్.

—: ప్రౌఢోత్కా :—

కం. నిను సఫల ప్రశస్తవని
నే నెప్పుడు స్వజయింప వచ్చినఁగా

గనఁబడ నేలు వవ్విభునిఁ
గాఁ డిటు లిప్పుడు నన్నుఁ బోలె నీ
వును విఫలప్రశస్తగతిఁ
బూనితొ మాధవశూన్య భావనం
బెనసితివో నికుంజమ! యిఁ
కేమని మానిని జెందెఁ దాపమున్.

—:అ న్యో క్త్యా:—

చం. జనరహితాటవి న్నిలిచి
చంచలనం బొకయింత లేని నె
మ్మనమునఁ గేవలం బతని
మాలిమిఁ గోరి తదేకచింతనం
బునఁ దప మాచరించుగతి
బోటి నికుంజమునందు రాత్రి నేఁ
గనుఁగొని నొంటినుండి హరి
గానని దైన్య మిఁకేమి జెప్పుదున్.

—:సా మా న్యో క్త్యా:—

చం. కోరినయర్థ మెల్ల సమ
కూర్పఁగఁ గల్మిఁ జెలంగుమేటి య
వ్వారిజనాభుఁ డంచు వర
వర్ణిని నీ వెఱఁగింప నాసచేఁ
జేరి నికుంజధామమును

జంతల నొందితి గాని వానిమో
హాంధయు నైతి నంచు నెగు
లాత్మ వహించె లతాంగి వేకువన్. ౩౩

ప్రియుఁడు వచ్చుదినం బని గృహము తనువుఁ
జక్కనిడుబోటి వాసకసజ్జ యగును
చేష్ట లజియ దూతీప్రశ్న చెలులవలని
హాస్యకలన మార్గవిలోక నాదు లగును. ౩౪

—: ముగ్ధా వాసకసజ్జికా :—

కం. హరి చను దెంచునంచు మణి
హారము లాదిగ భూషణావళుల్
నిరుపమలీల మేన నిడి
నీరజపాణి పసిండిపాన్పుఁ దా
గరముగ సేసి దీపకలికం జము
రించుక నైఁచి ద్వారమం
దరయుచునుండె నాత్మలతమి
యాస దలిర్పఁగఁ దొంగిచూచుచున్. ౩౫

—: మధ్యా వాసకసజ్జికా :—

ఉ. మొనసి పరస్పరం బరయు
ముచ్చటకుం బలెనోయ్యన స్వచ్ఛ
జన[illegible]ణిభూషణావళులు
చక్కఁగ మేన ధరించి నైపుణిం

బనుపుగఁ దెల్పుకీలి సుమ
హారములున్ రచియించె బోఁటి నె
మ్మనసమున శౌరి వచ్చు నను
మక్కువ లిక్కువ లాచరింపగన్.

—: ప్రౌ ఢా వా స క స జ్జి కా :—

సీ. మిసిమిబంగరుతీగె • మెఱుఁగుఁబెట్టిన రీతి
కళ లూర పన్నీట • జలక మాడి
సరిగంచు కుచ్చులు • చరణపల్లవములఁ
జీరఁగాఁ గెంబట్టు • చీర గట్టి
పిరుదు బింకముజాటు • బిరుదుఁ బూనినలీల
ఘనమణీఘంటికా • కాంచిఁ బూని
వలువగుబ్బలసందుఁ • దెలుపవచ్చిన మాడ్కి
రమణీయ తారహా • రములు వైచి
యతిశయం బైన పాయుగం బతిశయిల్ల
పీటికా ముఖ్యవస్తువు • లేర్పడఁగఁ గూర్చి
కేళిగృహమున హరివచ్చు • వేళ యనుచుఁ
దమి మనంబునఁ బొదలుసు • దంత యుండె.

—: అ న్యా పా స క స జ్జి కా :—

చం. అతివినయం బెసంగు గతి
సత్తకు మామకు సేవ జేసి ని
ద్రితులుగఁ జేసి దీవియయు

గీ.

దీసి కవాటము వార మూసి యుం
చితముగ సన్నుతుల్ సలుపు
చెల్వమునకు హరిమీంది గీతముల్
చతురతం బాడుచుండె నొక
సారసలోచన సెజ్జ నొంటిగను. ౩౮

—: సామాన్య వాసకసజ్జికా :—

నిడువాలు పెన్నెరుల్ • నిమురుగా వచ్చిన
హరినీల హారంబు • లడంగవచ్చు
పలుకెంపులసరంబు • పైసేయవచ్చిన
విద్రుమస్తోమంబు • వేడవచ్చు
పలుదగుబ్బలు కేల • నలమంగా వచ్చిన
కొండంత ధనమైన • గోరవచ్చు
గాంగిట నెమ్మేను • గదియించ వచ్చిన
నపరంజి తీగె యి • మ్మనగవచ్చు
ననుచు వీటికాగంధపు • ష్పాదివివిధ
వస్తువులు గూర్చు కేళికా • వాసమందు
సోయగం బొప్పంగా సేసి • తోయజాక్షు
రాక గోరుచు నొకవార • రమణి యుండె. ౩౯

అధిపు డనిశంబు స్వాధీనుండై యెసంగు
తరుణి స్వాధీనపతి కగు • దానిచేష్ట

లంగభవ మహోత్సవమదా • హాంకృతివవ
విహరణ మనోరథాస్వాద • విధము లగును.

—:ముగ్ధా స్వాధీనపతికా:—

చం. పలుకుల నైపుణం బెసఁగఁ
బల్కఁగఁజాల హితోపచారముల్
సలుపగ నేర మాదృశులు
చక్కఁగ సేయుట కాని భూషణం
బులు గయిసేయనే యెఱుఁగ
బోటి యెటైన నదేమొ. మాధవుం
డలరుచు నన్నుఁ బాయఁడెపు
డంచితలీల దయావిధేయుఁడై.

—మధ్యా స్వాధీనపతికా—

ఉ. మోవి మరల్చుకొన్నఁ జను
మొగ్గలు బాహుల మాటియుండినన్
నీవిఁ గరంబునం బొదవి
నిశ్చలత న్వహియించి యున్న న
బ్భావజుఁ గన్న మేటి. ననుఁ
బాయనిప్రేమఁ దలిర్ప డాయ నే
నావల సిగ్గటంచుఁ గమ
లానన! యెగ్గొనరింప కుండితిన్.

—: ప్రౌఢా స్వాధీనపతికా :—

అసమానమణిభూష • లన్యరాజులు బంప
 మున్న నాకొసంగు నో • మోహనాంగి!
మాపోపజాలని • సుదతులు నాతోడ
 పోదాడ నోర్వరో • వనజగంధి!
యెవ్వరి కెఱిగింప కేమి • యాష్టంబైన
 నాతోడఁ జెప్పు నో • నలినయన!
నే నేమి బంచినఁ • బూని సేయుటె కాని
 తప్పుగా నడువఁడో • తలిరుబోడి!
నవ్వుచో నైనఁ గలనైన • నన్నె కాని
యెవతెమాఁదనో మెచ్చఁడో • యింతి యనుచుఁ
జెలియతోడను హరి కూర్మిఁ • జెప్పి యలరె
వారిరుహపాణి రుక్మిణీ • కీరవాణి.

—: అన్యస్వాధీనపతికా :—

భూరివిభూషణంబులకు
 భూషణముల్ బలె వెల్గుమేను లిం
పారఁ జెలంగు భార్య లను
 వందగ నెందఱు గల్గియుండినన్
వారిరుహాయతాక్షి యను
 వల్లభుఁ డెచ్చట నన్నె గాంచినన్

గూరిమి సేయు డాయు చెల
గు నెమ్మలగు స్వీయ మగ్గలింపగన్.

—: సామాన్యా స్వాధీనపతికా :—

ఉ. ఆటలు పాటలుం హొయలు
హావము భావము గల్గుబోటు లి
వ్వీట ననేకు లుండఁ జెలి
వెన్నుఁడు నన్నునఁగూడి మత్కళా
పాటవ మాత్మలోన బహు
భంగుల మెచ్చుచు కాని యర్థముం
గోటు లొసంగుటల్గాన
గూడఁడు వీడఁడు నాదుసన్నిధిన్.

—: అభిసారికా లక్షణం :—

గీ. తా మెవిభుఁ డున్నయెడకైనఁ • దా వసించు
నిలయమున కాతఁడైనను • నెమ్మిఁ జేర
నరుగ నలువంతఁ బొల్చిన • నవ్యభామ
క్షితిని నభిసారికనఁగ వి • శ్రుతి వహించు.

గీ. దానిచేష్టలు తత్సమ • యానురూప
భూష ణాక్షేపబుద్ధినై • పుణ్యకపట
సాహసాదులు నగు నన్య సమయమైన
పగటకేయుంట ననురూప • భణితి సఖులు.

—: ముగ్ధాభిసారికా :—

రాకేందువదన నీ విట
రాకేందుకుఁ దడవుసేయు • రమణునియెడలన్
నీకేల సిగ్గు పదవే
నీకెలఁకుల నిరులు తోడు • నీడై పెలయన్. ౮౮

—: మధ్యాభిసారికా :—

అనురాగవేగ మయ్యెడఁ
దననీడం జెలి యటంచుఁ • దలకొను లజ్జా
వననిధికి నోడ గాఁగన్
జనియెన్ వనజాస్య శౌరి • సదనంబునకున్. ౮౯

—: ప్రౌఢాభిసారికా :—

తరిగప్పు మెఱుగొప్పు • నెరిగొప్పు గొప్పచె
న్నంబుద శ్యాముని • నాసఁగొలుప
ననుతావి ననతీవిఁ • గనుమోవి యీవి చే
మధుసూదనుని నెడ • మరులు నెరపఁ
గడు నన్ను వలచన్నుఁ • గవ చెన్ను మిన్న చే
నగధరు మోహాస • న్న హానుఁ జేయ
మరువాలు నెనఁజాలు • మైడాలు మేలుచే
హేమాంబరుని చిత్త • వృత్తిఁ గలఁపఁ
దనకు తగు నన్ను కైవడి • ననుపమాన
మగు విలాసంబు శోభిల్ల • సఱుఁగు దెంచె

వారిరుహాయతాక్షి యను
    వల్లభుఁ డున్న నికుంజధామమున్
జేరఁగ నేఁగ నా చెలికి
    పిలిగిణోపీమని యాజ్ఞ మీఱఁగన్. ౨౬౩

—:సామాన్యాభిసారికా:—

ఉ. గలగల నందియల్ మ్రోయఁ
    గాంచనరత్న విభూషణావళుల్
గలయఁగ నెమ్మొయిన్ మెఱయఁ
    గప్పురపు వ్విడియంబు గమ్మనన్
వలపులు మోవిపై నొలయ
    వారిజనాభునిఁ గొల్వ జెల్వమై
వెలచెలి వచ్చె లేఁబడుత
    వెంబడి రాఁ బొలిసంజ నీటునన్. ౨౬౪

క. ధరఁ బ్రదమోదిత(?) ద్వైకభేదములఁ దనరు
స్వీయకన్యకల వేశ్యకిఁ జెప్పినట్టి
యష్టభేదంబులును బోలె నభిక మగుచుఁ
దగుఁ బ్రవత్స్యత్పతికను భేదంబు నదియు. ౨౬౫

—: ప్రవత్స్యత్పతికా లక్షణము :—

క. అటయఁ బ్రోషితభర్తృకా ద్యష్టభేద
నాయికల తీఁరుగాక మిన్నక యనంత

గతుణమె భర్త దేశాంతరమున కేగు
నది ప్రవత్స్యత్పతిక నాఁగ నలరుచుండు.

గీ. దానిచేష్టలు మోహసం తాపబాష్ప
కాతరోక్తుణనిర్వేద కాకువచన
గమనవిఘ్నప్రదర్శన భ్రమవివర్ణ
భావనిశ్వాస ముఖములై బరిఢవిల్లు.

—: ముగ్ధా ప్రవత్స్యత్పతికా :—

ఉ. శౌరి ప్రయాణ మాటఁజేఁగి
సారసపాణి మనంబులోన నిం
డారిన తాపభార భర
ణార్తి ముఖాబ్జమునందుఁ దోఁపఁదా
కూరిమిబోటి కిచ్చె మణి
కుండలముల్ ధరియింప నెప్పుడున్
గోరెడుగాన నేడె కను
గొండము నీవొగ సంచు ఖిన్నయై.

—: మధ్యా ప్రవత్స్యత్పతికా :—

చం. హరిగమనప్రయత్న మమ
లానన తాఁ గను గొన్నమాత్ర నే
భరమగు మోహతాపమున
బ్రాణసఖి న్గని యశ్రు లక్షులం

దోరుగ నిదేమొ మైమఱుపుఁ
దోఁచె నటంచు పటాంచలంబునన్
మఱు గొనరించి యొత్తెఁ బలు
మాఱు ముఖార్తి యెఱుంగకుండగన్. ౫౯

—: ప్రౌఢా ప్రవత్స్యత్పతికా :—

ఊరికిఁ బోయి వత్తు నని
యూరటు శౌరి వచించునంతనే
వారిజగంధి [illegible]లను
వాడిశరంబులు నించినట్టులన్
గ్రూరము లైన మైమఱచి
గోడున వ్రాలినఁ గంకణంబులున్
ధారుణి వ్రాలె నీవయినిఁ
దద్విభు నిల్పు మటన్న కైవడిన్. ౬౦

—: అన్యా ప్రవత్స్యత్పతికా :—

ఉ. పురుషు న్వంచనఁ జేసి బంధుజనముల్
బోధించుబోధల్ నిరా
దరణం ద్రోసి మదీయ చిత్తము భవ
ద్వాక్యప్రమేయాకర
స్థిర[illegible] న్వ్రేలుచున్న చో నిపుడు దూ
తి చెప్పఁగా వచ్చితి

విరవందన్ హారి యూరికేఁగు నని తే
పెద్యాలికిన్ జెప్పెనో!

—: సామాన్యా ప్రవత్స్యత్పతికా :—

ఉ. నావలన న్బ్రియం బెఱిఁగి
నావల నాఁటనుఁగోలె నంచు నే
నీ వని నమ్మినందులకు
నీ వనిసట్టి ప్రయాణవార్తకేఁ
దావల మయ్యె నామనము
దా వలవంతకు కృష్ణ! నిక్కముం
జీవనదాయి వీవగుగఁ
జీవన మేగతి నాకుఁ జేకుఱున్?

సీ. అహితంబు నెసఁగించు • నది నాథునకు దా హి
తము సేయుసువతి యు • త్తమయనంగఁ
జెలు వొందు దానిచేష్టలు ను త్తమంబులు
నై యొప్పు పతియు హి • తాహితంబు
నొనరింపఁ దాను న • ట్లనె హితాహితములఁ
దనరించుబోటి మా • ధ్యమ యనంగఁ
దగును దచ్చేష్టలుఁ • దదనుకూలంబులై
కాలానుసారము • గా నెసంగు
హితములు గావించు ప్రాణేశు • నెడ నహితము
నెఱపుకామిని యధమనాఁ • బరగు దాని

చేష్టలు నిమిత్తకోపని. క్లిష్టచండ
భావనము లగు వీని నేర్పఱతు వరుస.

—: ఉత్తమానాయిక :— ౬౩.

ఉరమునఁ గుంకుమాంకయుఁగ
ముజ్జ్వలతం గనుపట్ట వచ్చు ర
త్సరసిజనాభుఁ జూచి యెడఁ
జాలి వహింపక భోజకన్యదాఁ
కర ముపచారము ల్సలిపి
కంకణఝుంకృతు ల్లసిల్లఁ బా
సురటినిఁ దత్పథశ్రమముఁ
జొప్పడనైచె మనోముదంబునన్. ౬౪

—: మధ్యమానాయికా :—

ఇచ్చితిఁ బువ్వు లవ్వనిత
కిమ్మని నెచ్చెలిచేతి కన్నతో
హెచ్చిన కోపవేగమున
నింతిది యంతయుఁ జూచె నీకు నేఁ
డెచ్చితిఁ బుష్పహారమనఁ
డియ్యనిపల్కుల నింపుఁజిల్కుచుఁ
ముచ్చటసేయుఁగాఁ గడిసె ౬౫
మోదము మీఱఁగఁ బోటి కృష్ణునిన్.

—: అధమనాయిక :—

చం. నీమదికిఁ బ్రియం బెసఁగ
నిర్మలరత్న విభూషణాంబర
స్తోమము లిచ్చెఁ దావి గల
తోయజమాలిక నీకుఁ దెచ్చె నీ
మో మెపుడుం గనుంగొనఁగ
మోహము నెమ్మదిలోన హెచ్చె భా
మామణి! యేటి కట్టివన
మాలికి నప్రియ మాచరింపగన్?

గీ. ధరణి నుత్తమమధ్యమా ధమము లైన
భేదములు నాయికల కెల్ల బెరసియున్న
విస్తరభయంబు చేతను విస్తరించి
వర్ణనలు సేయ నొల్లక వాని విడిచి.

గీ. సఖిని వర్ణింతు నదియు విశ్వాసకారి
ణి యయి పార్శ్వచారిణియయి నెరపుపనులు
మండనం బుపాలంభంబు మరియు శిక్ష
యాదిగాఁ గల్గు వాని నెట్లన గణింతు.

—: మండనము :—

చం. గురుకుచ కుంభయుగ్మమునఁ
గుంకుమపత్రము లేకతంబునన్

...ము లిఖించుచోఁ జెలియ
కౌతుకలీల వినోదవైఖరిన్
...దుని కరాంబుజద్వయము
వ్రాసినఁ జూచి, వధూలలామ యు
...బ్బురమున నైచె దత్సఖికి
బోడిమి నజ్జ్వల పుష్పమాలికన్. ౬౯

—: ఉపాలంభము :—

చల్లనికమ్మ దెమ్మెరలు
సారసపూగ పరాగవాసనల్
జల్లగ చల్వవెన్నెలలుఁ
జాబిలిఁగాయఁగ మోహనాత్మ రం
జిల్లగ మావధూటి నిను
జేరఁగ గోరఁగ నోముకుందు నేఁ
జెల్ల పరాకుఁ జేకొనుట
చిత్రము నీమది నాకుఁజూడఁగన్. ౭౦

—: శిక్ష :—

చిగురాకుఁగోడి కృష్ణుని
వగ మీఱఁగఁ జేరకున్న • వలరాజునకున్
పగ ...బ్జంబులు రాతిరి
తొగ తాను శరంబు లోర్వ • దొరకదు పదవే! ౭౧

—: పరిహాసము :—

ఉ. పాములఁబట్టువాఁ డొకఁడు
    పాముల నాడఁగఁ జేయు చొప్పుగా
నీమహిఁ దాని పాముపలెయి
    నిట్టులు నటింపఁగ నుండు ప్రాసి, సా
తీవె వధూలలామ! యితఁ
    డెవ్వఁ డటంచు సఖుల్వచింప న
క్కాముని తల్లి నవ్వెఁ గుతు
    కంబునఁ జిత్తముఁజూచు నయ్యెడన్.

—: ప్రియపరిహాసము :—

ఉ. కెంపుమెఱుంగుమోవిఁ బలు
    కెంపులు బైల్పడకుండ నేర్పురా
జిల్పఁ గటాక్షసంజ్ఞలను
    నెచ్చెలు లాడికముల్ రచింపఁగాఁ
బంపగఁ జూచి నవ్వి హాళి
    పల్కురు దా మరుమాటఁ బల్కఁగా
నింపుగఁ బిల్వ సత్తె హాయయు
    లేర్పడ సౌదల వంచె సిగ్గునన్.

—: ప్రియపరిహాస తత్ప్రియాపరిహాసము :—

కం. చక్కఁదనమా? యువకులు
    నక్కఱనుఁ ద్రివక్రయైన ననురాగమునన్

త్రి శి తూ శ్వా స ము.

...తు రథిపతు లనఁ జర్ల ౭౩
...వతో సద్వ సత్య • మాధవు నెదుటనే.
...తి శాకృత్యమున నొప్పఁ • జోప దిరుగు ౭౪
మానినీమణి యగు తూలి • దానిపనులు
...కి సతికి సంఘటన మేర్పరచువలను
...హా మెఱఁగించు నెలవు నై • వెలయుచుండు. ౭౫

—: సం ఘ ట న ము :—

...రినిం దావియుఁ బోలెఁ
...బోణి మురారితోడ • వేడుక నొక్కెై
...రియింప విరులతో డై
...మించె న్వేగఁబడవె • తడ వేమికిటనో? ౭౬

—: వి ర హ వే ద నా :—

ఏలర యేలరా సరసి
జేక్షణ తాక్షణమైనఁ దాళఁగాఁ
జాలదు చాల దుర్మదవి
చారుఁడు మారుఁడు క్రూరుఁడై విరిం
గోలల గోల లక్ష్యముగఁ
గోయని వేయ నిరంతరంబు నీ ౭౭
మేళ్ళ మేళనం దొరఁగె
మే రటతా వితతాంయు! పాయగన్.

సీ. నాయికానాయకని రూ • పణంబుసేయ
నవని శృంగారరస మహాంబు • నలరుచుంట
నింక నాయకవర్ణనం • బెట్టు లనిన
నింపు మీఱఁగఁ దద్రీతు • లేర్పరింతు.

—: నాయక భేదములు :—

కం. సతులకుఁ బతి యనఁగా నుప
పతి యనఁగా వైశికుఁడన • భాసిల్లుదురీ
క్షితి మూఁడువిధంబుల విధి
యుతముగఁ బెండ్లాడువాఁడు • నొనరు న్పతి యై.

—: ప తి ల క్ష ణ ము :—

కం. తనకూర్మిఁ గోరురుక్మిణిఁ
దనరఁగ వరియించి శౌరి • తత్కామినిపై
దనిసం బంగారంబుగఁ
దనమది నూహించు నెంచుఁ • దగులు వహించున్.

—: అనుకూల నాయకాదులు :—

సీ. అలియుంగఁ దత్పతి • యనుకూల దక్షిణ
ధృష్ట శఠు లనంగ • ద్విద్వయంబు
నగుభేదము లెసంగు • నన్యకాంతలయందు
విముఖుండై యేప్రొద్దు • నెలయు గా...
నొక కాంతతోడనె • యొనరువాఁ డనుకూ...
డఖిల కాంతాళిప • ...

సహజలీలఁ దనర్చు ◆ జాణ దక్షిణుఁడగుఁ, ౧౧౧
బలుమారు దోషము ◆ ల్భయము లేక
యాచరించి నివారితుఁ ◆ డగుచు కుటిల
నేనుకొనునాఁడు ధృష్టుండు ◆ వెలదులందుఁ
సమదక్షుఁడు శఠుఁ డనఁ ◆ గాఁ జెలంగు
వారి కేర్పడ లక్ష్యముల్ విస్తరింతు.

—: అనుకూల నాయకుఁడు :— ౮౧

నీమోముఁ జూడని ◆ నిముష మొక్క యుగంబుఁ
గాఁగఁ జూపట్టు నో ◆ కంబుకంఠి!
పలుమారు వేడ్క నీ ◆ పలుకులు వీనుల
విందుగా విందు నో ◆ యిందువదన!
నినుఁ జూచుచూడ్కి ◆ లేవనితరూపముఁ జూడ
నింపు వహింప వో ◆ యిగురుబోఁడి!
కల నైన నీపొందుఁ ◆ గైకొన నెమ్మదిఁ
గాంక్ష లువ్విళ్లూరు ◆ కంజనయన!
యనుచు నెడఁబాయ ◆ కతివినయానులాప
కలనఁ దద్రూపవిభవంబుఁ ◆ గాంచి సొక్కి
కౌఁగిటఁ బొసంగి యంభోజ ◆ కన్య నేనయు
సంతససూ్ఫర్తి యదుకుల ◆ చక్రవర్తి. ౮౨

మ్రాటల మందెమేళముల
మన్ననల స్నసబోను లెందఱే

సాటికిమాటికిం దగులఁ
జాలకహింపఁ బ్రగల్భలీల న
ప్పాటలగంధుల న్సకలఁ
పద్మినులన్ రవిబాలె శౌరి యా
చ్చోటను దానెయై కళలఁ
జొక్కఁగఁ జేసె నిరంతరస్థితిన్.

—: ధృష్ట నాయకుఁడు :—

చం. ఉరమునఁ దోఁచుకుంకుమము
నోర్వ సహింపనిమాట లాడినన్
జిరునగ వొప్పఁ దా నెనరుఁ
జేకొని యోచెలి చేవిడల్చినన్
మాటలఁ బయంటఁజట్టి బ్రతి
మాలిన యవ్వలమాలి బాళితో
చరణము లాడకే నిలువ
సందిటఁ జేర్చి నీఁకేమి సేయుదున్.

—: శఠ నాయకుఁడు :—

చం. విరు లొఁఅపాఁటఁగా నిడుత
వేణిక జుట్టి లలాటరేఖఁ గ
స్తురితిలకంబుఁ బెట్టి కుచ
దుర్గయుగంబున వెల్ల ముత్యపున్
సతములు వైచి నెమ్మి మది

సంధిలఁగాంచి దరించు నీర స
మ్మోదఁ గన మేటి పోకముడి
మానక తా వద లిచ్చె నెచ్చెలీ! ౮౫

అవని నుపపతి యాచార • హాని హేతు
వతని కీనాల్గు భేదంబు • లావహిల్లు
నందులోపల నియతంబు • నగును శఠత
యనియతం బగుఁ దక్షిణ • యవియుఁ దలప. ౮౬

—: ఉ ప ప తి నా య కుఁ డు :—

ఎదురైనఁ గనుసన్న • నాదిగి నవ్వునె కాని
తగు లూర నెవ్వగల్ • దాల్పఁ గలుగ
దెపుడు సందానని • యెదురుచూచునె కాని
కోరినప్పుడె జోడు • గూడఁ గలుగ
దంది వీడియ మియ్య • సందుగాందునె కాని
మునిమి ముచ్చటల పెం • పెనఁగఁ గలుగ
దదనైనఁ దత్కార్య • మెదఁ దత్తరమె కాని
తమిదీర భోగించు • తాల్మి గలుగ
దైన నితరేతరము ప్రేమ • మగ్గలముగఁ
బాయ కేప్రొద్దు మనమునఁ • బాదుకొనఁగ
వలను మీఱంగ హరియింత • వాని కైన
నన్యకన్యాసమాగమ • మాన గాదే! ౮౭

క౦. నిరతం బనేక వేశ్యా
తరుణీరత్నముల తోడఁ ◆ దగు లిం పొందన్
మెఱయంగ నేర్చు సరసుం
డెఱయఁగ వైశికుఁడనంగ ◆ నగు నెల్లన్నన్.

—: వై శి కుఁ డు :—

మ. జితమంజూష సమక్రియాకరభుజా
శ్లేషంబు వాచాపరి
ష్కృతభావ ప్రహితేతరేతరకళా
శ్లేషంబు నానావిధో
ద్భుతబంధోత్సవ నైపుణం బగుచు వా
సిన్మించు వారాంగనా
రతి కంత న్ననువాని కేని ప్రియము
న్బాలింపఁ గా కుండునే!

సీ. అట్టివైశికుఁడుం ◆ డెన్నఁగ మూఁడువిధముల
నవని నుత్తమమధ్య ◆ మాధములన
నం దుత్తముఁడు ప్రియుఁ ◆ రాలికోపం బుప
చారము ల్గావించి శాంతిసేయు,
నలమధ్యముఁడు ప్రియుఁ ◆ రాలి కోపముఁ జూచి
కోపసంరాగము ◆ దోఁపనీక
తన్మనోభావంబుఁ ◆ దనరారుచేష్టల
వలన గ్రహింపగా ◆ వలనుమీఁగ

...ధమునను భయంబు గృపయు ల • జ్జాతిశయము
...డిచి మన్మథ కేళిలో • విశ్రాంతహాస
...మన కృత్యంబు లొనరింప • నావహిల్లు
...నగుట వీరికి లక్ష్యంబు లాచతురించు.

—: వైశికోత్తముఁడు :— ౯౦

మాటల నెవ్వగ గ్గులుకు
మాలిమిఁ దక్కి కటాక్షవీక్షణా
పాటలరోచుల న్గపరు
భామినిఁ జూచి దరస్మితాస్యుఁడై
హాటకచేలుఁ డేమనకి యర్మిలిఁ
గేళిగృహాంగణంబునన్
మీటగు ముత్తెపుస్సరము
మిన్నక కూర్చుచు నుండె నేర్పునన్. ౯౧

—: వైశిక మధ్యముఁడు :—

కనుగవఁ గెంపుదోఁప ముఖ
కంజమునం దరహాసలేశము
న్గనఁబడకుండ నువ్విలికిఁ
గాంచిన కాంచనగంధి శాంతి నే
మసని తెఱుం గెఱింగి మనో •
హారము లాది సమ్మభాష లిం

పెనయఁగ మేనఁబూని పడ
కిల్లయి సేయఁగఁ బంచెఁ జేటికన్.

—: నైశికాధముఁడు :—

శా. ఠంచోఁ బొల్పడఁ డొక్కమాట నిలువం
డొక్కింత మోహాకరో
త్సుకలీలారతిఁ బూనఁడాత్మమత మే
చ్చో మెచ్చుఁగా కన్య వీం
చుక బొల్పం దగఁ డట్టిమానగుణసం
శూన్యున్ హారిన్ నన్ను మి
న్నక మానోన్నతి నుండుదాని విధి చా
నా! కూర్పఁగాఁ జెల్లునే!

గీ. మాని చతురుండు శఠునిలో • మలయువాఁడు
మానమునఁ బొల్చు సరసుండు • మాని యగును
వచనమునఁ జేష్టచేతను • వ్యంగ్యలీల
సరవిఁ జూపట్టు నాతఁడు • చతురుఁ డగును.

—: మాని :—

ఉ. యేమిర కృష్ణ నిక్కముగ
నెవ్వరివాఁడవు గావు నీవు ని
ష్కామివి గాన నేతగులు
గైకొననేర వటన్న మాత్రచేఁ
దీమస మొప్పఁగా నటిగె

తెక్కలిమాటల విటుల నంటినో
నాయని యింత నెసేనని
నాతి దపించె వియోగవేదనన్. ౯౫

—: వచనవ్యంగ్య సమాగమ చతురుఁడు:—

మన సాక్షీరుగా నెనరు
మానిని నీ విటుఁగాన నొంటినెం
దనఁగ దలంచె దెచ్చటికో
సమ్మతి నీమతిఁ గోరు నెయ్యపుఁ
బనులకు ద్రోడు రమ్మనుచుఁ
బల్కిన నొండన కేను వత్తునో
వనరుహపాణి యంచు యడు
వల్లభుఁ డుల్లస మాడె వేడుకన్. ౯౬

—: చేష్టావ్యంగ్య సమాగమ చతురుఁడు:—

సరసిజనాభుఁడు కరమున
నిర వగు జంబీరఫలము • నేమో సేయం
జిరునగ వొప్పఁగ నెచ్చెలి
నెరివేణి స్తనల నిమిరె • నిపుణత మెఱయన్. ౯౭

—: ప్రోషితపత్యాది భేదములు :—

తరుణి నెడఁబాసి విరహావే • దనఁ దలంకు
నతఁడు ప్రోషితపతి యగు • నవ్విధములు
వరుసఁ బతి కుపపతికిని • వైశికపతి
కెనఁగుఁ గావున వేర్వర • నేర్పరింతు. ౯౮

—: ప్రోషితపతి :—

సీ. నసబోషి నెడఁబాయు • దినమొక్కయేడాయె
నే డాయకున్నను నిలువఁగలనె?
తలికిఁ బాసిన మొదల్ • కంతునిరవమాయె
నెప మాయె వాఁడు న•న్నిపుడు గలఁచ
వెలఁది నాత్మఁదలంప•విరహ మగ్గలమాయె
బల మాయె వేడి వె•న్నెలలకాక
నేడుఁ జూడక యున్న • నిలువోపదాదాయె
రాదాయెఁ దానైన రమణి యిచటి
కనుచుఁ బలుమారు మదులు నె•మ్మనములోన
మానక నవీనరూపాస • మానదివ్య
కాంతిసౌజన్య యగుభోజ • కన్యకూర్మిఁ
దలఁచె విభ్రాంతి మీరి యాం•దనుజవైరి.

—: ప్రోషితోపపతి :—

ఉ. వారిరుహాయతాక్షి తన
వా రిలువేల్పుల మ్రొక్కఁ బోవుచోఁ
గూరిమి నాపయిం బొదలఁ
గోమలి నిక్కి బిరాన దిక్కులుం
జారగఁ జూచుచున్నయిగఁ
బాటిలఁ గీటిన నాటిబోటి యొ
య్యారపు చూపు నేఁడలతు

సంచు ముత్తారి వహించెఁ దాశమున. ౧౦౦

—: ప్రోషిత వైశికపతి :—

చం. మురు మావిడి, హారములు
తోరఁపుగుబ్బల నాట్యమాడ, ద్ర
క్తరళరుచు ల్మదీయముఖ
కంజమున న్గవగూడి సిగ్గుచేఁ
గరమున నాదు కన్నుఁగవఁ
గప్పుచుఁ బైకొనువారకామినీ
సురతసుఖంబు నెంతు నని
సొక్కె ముకాది వియోగవేదనన్. ౧౦౧

కం. తల్ల్రమోల నిల్చి నెచ్చెలి
మనముల మోహంబు కలిమిఁ మాటికి చేష్టల్
గనుపింప సేయఁ దెలియని
యనభిజ్ఞుఁడె ధరణి నాయఁకా భాసుఁడగున్. ౧౦౨

చం. విరుల నెకుంబున న్వ్రజన
విస్ఫుట పుష్పవనంబుఁ జేరి నే
జిఘనగ వొప్ప నెవ్వగలు
చేసితి వేసితిఁ దారహారముల్
గురుకుచపాళిపైఁ బయఁట
గొంగుఁ దలంగఁగఁ జేసి యేమిటన్
సరసతఁ బూనఁడయ్యె చెలి

సారసనాభుఁడు పిన్నగాపునన్.

గీ. చెలులకు ననేకచేష్టలు • జెప్ప నద్యో
భేదము లనేకములు నట్లు • ప్రియుల యెడలఁ
జెప్పఁదగదు స్వభావంబు • చే నెసంగు
దక్షిణానుకూలాది భే • దములు దక్క.

సీ. అటుగాన నల్వు రీ • యనుకూలదక్షిణ
ధృష్టశఠులకును న • భీష్టలీల
సరవి నుందురు నర్మ • సచివులు పీఠమ
ర్దన విటచేటకు • లన విదూష
కుం డన నలువురు • కుపితాంగనాప్రసా
దకుఁడగు పీఠమ • ర్దనుఁడు మదన
తంత్రకళాప్రౌఢిఁ • దనరారువిటుఁడబ్జ
ముఖుల సంధానంబు • మొనపు నెడల
చతురుఁడై పొల్చు చేటుఁడు • సతులపతుల
యెడల నంగాదివైకృతు • లెసఁగ హాస్య
మూనువాఁడు విదూషకుఁ • డొరవు మిగుల
వీరి కేర్పడ లక్ష్యముల్ • విస్తరింతు.

—: పీఠమర్దనుడు :—

ఉ. భామిని నీముఖస్ఫురణఁ • బద్మము సేయును నీకటిద్వ
ద్దామము క్షోణిసేయు నని • తథ్యముగా మరుఁగన్న పేటిని
ప్రేమ దలిర్ప మాటికినిఁ • బేర్కొనుగావున నీకుఁ జెల్లి

...మనమింక నైనదయు దార్కొనసేగుము వానిఁ గొల్వఁగన్.

—: విటుఁడు :—

నిరుపమరూపురేఖ గల • నీరజనాభుని మోముఁ జూచినన్
...రుఁ డని చందమామ యని • మానసవీథిఁ దలంపు సేయ రో
తరుణి! భవత్కళాకలన • దాఁ దలపోయు నతండు గాన మీ
...రుపురుఁ గూడిన స్సరస • మెన్ని విధంబుల నింపు సొంపగున్.

—: చేటుఁడు :—

నీరమునకనుచు వచ్చిన నీరజముఖి కృష్ణుఁ డున్న • నెలవున జేరన్
వారిఁ గొన కాంతు బోలెఁ వారిం దత్సఖుఁడు బాసి వడిన్ జనెన [వలన్.

—: విదూషకుఁడు :—

పానుపుఁ జేరఁ దీసి నను • పై యుదకొంగుఁ దలంగ దీసినన్
మానిని వద్దు వద్దనెడు • మాటల భీతిఁ దలంగకుండినన్
బూని బలంబుచే నొడసి • పోకముడి న్వదలించునంత నే
తా నొనరించె నవ్వులకు • దత్సఖుఁ డవ్వలఁ గుక్కుటధ్వనుల్.

అనుచు లోకోపకారంబు • గను రచించు
రసనిరూపణకావ్య మే • రసికులైన
నవనిఁ బఠియింపఁ దదధీ • శుఁడైన శౌరి
సకల శుభసౌఖ్యఫలము లొ • సంగుచుండు. ౧౧౦

పరమవివేకమానిజన • బంభరకల్పకభూజ కోటిభా
స్కరనిభ దివ్యతేజ డను • జప్రవరోత్కటకంఠలుంఠన

స్ఫురిత పృషత్సమాజ సుర • పుంగవముఖ్యదిగీశ...
స్వరమణీధీదితిప్రకర • సంవృతపాదసరోజరాజితా!

కం. ధారాధరనిజతనురుచిధారాంచిత యోగిహృదయ...
[శ...
స్తారాంఘ్రిసరోజయుగభూరి శ్రీకరకటాక్ష • భువనాధ...

భు. ప్ర. సురాధీశ్వరస్తోత్ర • శుంభచ్చరిత్రా!
ధరాభృద్వరౌదార • ధైర్యప్రసారా!
సరోజాతపత్త్రాక్ష • సద్భక్తపక్షా!
మురప్రాణనిర్ఘాత • మోదాభిభూతా!

గద్య. ఇది శ్రీమద్రామభద్ర కరుణాకటాక్షలబ్ధ కవితావ...
త్కార వేణుతుర్లకులాలంకార కౌండిన్యసగోత్రపవి...
వేంగనార్యపౌత్ర సాధుచారిత్ర మంగళగిరిపుత్ర
వినయగుణధుర్య వడ్డికవివర్య ప్రణీతంబైన
శృంగారరసాలవాలం బను సరసలక్షణ ప్రబంధంబునందు...
సర్వంబునుఁ దృతీయాశ్వాసము.

[ఆర్యభారతీ ప్రెసు 108, పిడారియార్ కోవిలవీథి, జి. టి. మద్రాసు

గ్రంథ పరిచయము.



ఈ శృంగారరసాలవాలమను గ్రంథము ఆంధ్రమున నలం
ర శాస్త్రిలక్షణములను సంగ్రహముగా బోధించు మూఁడా
సముల గ్రంథము. ఇందునాయికానాయకుల లక్షణములు,
ంగార వీరకరుణాది రసస్వరూపములును, హావములు భావము
ం మొదలగు నాలంకారిక విషయములును, మృదుపద శోభిత
ములగు పద్యములలో లక్ష్యలక్షణ సమన్వితములుగా వర్ణింపఁ
డినవి. ఇట్టి అలంకార గ్రంథములు సంస్కృతమునఁ బ్రతా
రుద్రీయ, కువలయానంద, రసగంగాధరాదికములు పెక్కులు
లవు, కాని యాంధ్రమున వీని సంఖ్య యత్యల్పము. తెలుఁగున
ద్యమానములై ప్రశస్తిగాంచిన ఆలంకారిక గ్రంథములలో
ామరాజ భూషణుఁడను నామాంతరము గల భట్టుమూర్తిచే
చియింపబడిన నరసభూపాలీయమను కావ్యాలంకార సంగ్ర
హము ఒక్కటియే సర్వజనాదరణీయమై యలరారుచున్నది.
ామరాజ భూషణునిభాషాప్రౌఢిమము నెఱిఁగినవారద్దానిని
శ్వవిద్యాలయ పరీక్షలకుఁ జదువు కళార్థులకుఁ బ్రథమపఠనీయ
గ్రంథముగా నంగీకరింపఁ జాలరు. కాని మన యాంధ్రవాఙ్మ

భేదనీతుల వర్తించు • పెంపెఱింగి,
యే రచించెన గావ్యమం • దెట్టులనిన. 26891

—: కవిత్వము - శైలి :—

ప్రస్తుతవిద్యా గ్రంథ ప్రకాశకులు తమకు లభించిన … ప్రతి ననుసరించి యీ గ్రంథమును యథారీతిఁ అనగా … లుగాని, కూర్పులుగాని చేయక - యున్నదున్నట్టులు … చిరి. ఇందలి గుణదోషములకు వారు బాధ్యులు … కాలప్రవాహమునకు లొంగి లుప్తతను బొందనుండెడి … జీర్ణగ్రంథములను ప్రకాశదశకుఁ గొనివచ్చి సమర్పించు … వారి ముఖ్యవిధియఁట! అయినను, కవి నవీనుఁడున్న … గ్రంథముల నెట్లు రచింపవలెనో యాలోచించినదిట్టయు నగుటచే … ఘునకు లగు కథార్థుల కత్యంతోపయోగకరముగా … రచించినాఁడనుట కెట్టి సందియమును లేదు.

ఇందలి కవిత్వము కేవలము ద్రాక్షాపాకము. పద్య… లు మృదుమధురపదశోభితములు. వర్ణనము లానందజనక… లు. భావ నాతికఠినమై నిరాఘాటసమాసధాటీ సమన్వితము… నున్నది. అలంకారశాస్త్రప్రపంచమున నడుగిడ నెంచు ప్రస్తుత… లకు ప్రతివిద్యార్థికి, నియ్యది మణిదీపికవంటిది. ఈ గ్రంథ… నందు తెలుఁగుకన్న సంస్కృతపదములే మిక్కుటములు, … యువియున్నియు సులభబోధకములు. కవి తన పద్యముల…

…ంగారమును వర్ణింపక, ఔచితిని బాటించుచు నాలం… మర్యాదలకు గాని, ప్రస్తుతనాగరక వర్తనమునకు గాని … వాణీయక, నిపుణముగా, లక్ష్యలక్షణ నిర్వచనము వె… లవు లూరునట్లు వర్ణించియున్నాఁడు. భాషావిషయ… గాని, వర్ణనాంశములయందు గాని నెట్టి లోపములును … శ్రీకృష్ణుండే గ్రంథమునకు నాయకుఁడగుటచే నిది శృంగా… రాత్మక కరుత్తమమగు నాదర్శగ్రంథము.

మన విశ్వవిద్యాలయాధికారులు ఏవేవో పుస్తకములఁ … గ్రంథములుగా నిర్ణయించుటకన్న నిట్టి శాస్త్రవిష… గ్రంథములనే విద్యార్థులచే బఠింపఁజేసి మరుగున బడి… యలంకార శాస్త్రమునకుఁ దగిన చోటిచ్చుట న్యా… ము. ఆంధ్ర విద్వల్లోక మిట్టి సరసలక్షణగ్రంథమున కర్హ…సా… నిచ్చి మన యాంధ్రవాఙ్మయమున యాదరించుగాక మని … ము కోరుచున్నాఁడను.

ఇట్లు బుధవిధేయుఁడు:
మంచళ్ల వేంకట పున్నయ్యశర్మ బి. ఏ.

యము నందు సులభగ్రాహ్యములును, శబ్దార్థములు ...
మున కలంకారశాస్త్ర పరిచయము నొందజేయు ...
మవశ్యకీయ గ్రంథములుగ నెన్నదగిన యలంకార ...
గ్రంథము లత్యల్పములుగా నున్నవి. ఆకారణమున ...
మునుండి విశ్వవిద్యాలయ విద్యార్థులలో నాలంకారిక ...
ముల కర్థ వ్యాఖ్యానమును అభిలషించు నీ శృంగారరసాల ...
థ ప్రకాశకులు వ్యయప్రయాసల కోర్చిమన కీగ్రంథము ...
శికాంధ్రవిద్వల్లోకము నెదుటఁ బెట్టుచున్నారు.

—గ్రంథకర్తృ ప్రశంస—

ఈ కృతికర్త వేణుతుర్ల వడ్డికవివర్యుఁడు. ఈ గ్ర...
ను బట్టి యీయన ప్రథమశాఖా బ్రాహ్మణుఁడనియు, ...
ఘువీరభక్తిరససింధువిహారుఁ డనియు, కాన నా రఘు...
పేర నీ శృంగారరసాలవాలమును రచియించెననియుఁ ...
చున్నది. మనకవియే యిందలి ప్రథమాశ్వాసము రెండవ ...
ములో నిట్లు ఈవిషయమును చెప్పియున్నాఁడు. చూడుఁడు.

ఉ. శ్రీరఘువీర భక్తిరససింధు • విహారుఁడ, శుక్లయాజుషా
చారుఁడ, దేశికాంఘ్రి పరిచారుఁడ,• నే వేణుతుర్ల వంశ...
స్తారుఁడ, వడ్డినామకవి • సత్తముఁడన్ రఘువర్యుపేర ...
గారరసాలవాల మనుకావ్యము• సేతు జగద్ధితంబుగన్.

—: కవికాలము: —

ఈ కవి యేకాలపువాఁడో తెలియఁదగిన యాధార...

...ము నిందుఁ గాన్పించుట లేదు. కృతిభర్త శ్రీరామచంద్ర
...నే యగుటంజేసి ఇతరవిధములఁ గవికాల నిర్ణయము
...ట కాధారమును కానరాకున్నది. ఈయనచే రచియింపఁ
...యితర గ్రంథములేవియు నిందుఁ బేర్కొనఁబడి యుండ
... ఇంతదనుకను కవిచరిత్రముల రచియించినవారైనను
... నందునం బ్రశంసించి యుండలేదు. కాని రచనాకౌ
...మునుబట్టియు, పూర్వకవులచే ననుసరింపఁబడిన కృత్యాది
...నాదికములు షష్ఠ్యంతములు స్వప్నసాక్షాత్కారములు
...గు ప్రబంధ పరిస్థితులు నిందు లేకుండుటచేతను, ఈకవి
...డని మాత్ర మూహింపవచ్చును. అనఁగా నాంధ్రవాఙ్మ
...ము నందు - ప్రబంధ నిర్మాణవ్యవస్థ యేర్పడిన పిమ్మట -
...దలి నాయికానాయకాది లక్షణములను - ఆలంకారిక మ
...దలతోఁ లక్ష్యలక్షణ సహితముగా నుపనిబంధింపఁ దివిరి
...-తర్వాతికాలము వాఁడనుట. ఈకృతి యే ప్రభువర్యుని
...త్సాహముచే గాని, వారి చందనతాంబూలాది సత్కృతు
...చేఁ బ్రేరేపింపఁబడిగాని వ్రాయఁబడలేదు. తా నీ గ్రంథమును
...చిన కారణమును కవియే స్వయముగాయిట్లు స్పష్టముగాఁ
...ప్పియున్నాఁడు.

రసములందెల్ల శృంగార •రసము రసను,
శ్రేష్ఠ మగుఁ గానఁ దద్రస•స్థితు లనేక,